RNI-TELTEL/2017/72695

22 సెప్టెంబర్ 2023

# శుభ తెలంగాణ

శుక్రవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :199

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## కెనడాలో మరో ఖలిస్థాన్ ఉగ్రవాది హత్య

- విన్నిపెగ్ పట్టణంలో చోటు చేసుకున్న ఘటన
- రెండు గ్యాంగుల మధ్య గొడవలో హతం
- అతడిపై భారత్ లో ఏడు క్రిమినల్ కేసులు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఖలిస్థాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యతో కెనడా, భారత్ మధ్య సంబంధాలు ఇప్పటికే దెబ్బతినగా.. ఇదే సమయంలో కెనడాలో మరో ఖలిస్థాన్ అనుకూల ఉగ్రవాది హత్యకు గురికావడం సంచలనం సృష్టించింది. ఖలిస్థాన్ ఉగ్రవాది అర్షదీప్ సింగ్ అలియాస్ అర్ష దాలా అనుచరుడైన సుఖ్దూల్ సింగ్ కెనడాలోని విన్నిపెగ్ పట్టణంలో హత్యకు గురయ్యాడు. రెండు గ్యాంగుల మధ్య గొడవలో భాగంగా ఇది చోటు చేసుకుంది. ఏ-కేటగిరీ గ్యాంగ్ స్టర్ అయిన

వివరాలు 2లో..



## విమర్శలు చేసుకున్నా మోడీ, కేసీఆర్ లక్ష్యం ఒక్కటే..



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఒక పరిశ్రమను ఒప్పించి దేశానికి లేదా రాష్ట్రానికి తీసుకురావడం అంత సులభం కాదని మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణకు ఇతర రాష్ట్రాలకు తేడా ఏంటో వివరించి ఒప్పించాల్సి ఉంటుందన్నారు. ఒక మంత్రి కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేయాలంటే మాటలు కాదని అన్నారు. హైదరాబాద్ శివారులోని జీనోమ్ వ్యాలీలో బీఎస్‌వీ కంపెనీ కొత్త యూనిట్‌కు గురువారం భూమిపూజ చేసి మాట్లాడారు. దేశంలోనే అత్యంత మానవ వనరులు కలిగిన రాష్ట్రం తెలంగాణ అన్నారు. భారత్ సీరం సంస్థకు అన్నిరకాల సహకారం అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం జీనోమ్ వ్యాలీలో ఫేజ్-3లో ఉన్నామని.. దీన్ని మరో 250 ఎకరాల్లో విస్తరిస్తామని ప్రకటించారు. అమెరికా అధ్యకుడు జో బైడన్, ప్రధాని మోడీ,

వివరాలు 2లో..

### కాంగ్రెస్‌లో బుజ్జగింపులు షురూ..

## నెక్ట్స్ ఎంపీ టికెట్ లేదా ఎమ్మెల్సీ ఇస్తాం

### రెబల్స్ సమస్యకు హస్తం పరిష్కారం

### కాశ్రేడ్లకు కేటాయించే చోటా ఇదే ఫార్ములా



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రెబల్స్ బెడదను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీ లోక్ సభ టికెట్ల ఫార్ములాను తెరమీదకు తెస్తున్నది. ఈ సారికి తప్పుకోవాలని మరో ఆరు నెలల్లో జరగబోయే లోక్ సభ ఎంపీ టికెట్లు మీకే కేటాయిస్తామంటూ బుజ్జగింపుల పర్వానికి శ్రీకారం చుట్టింది. లేదంటే ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తామని హామీ ఇస్తున్నట్టు సమాచారం. టికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న నేతల్లో చాలా మంది తమ తమ నియోజకవర్గాల్లో ప్రచారం చేసుకుంటున్నారు. టికెట్ తమకే దక్కుతుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో టికెట్ కోసం పోటీ పడుతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉండటం గమనార్హం. వారిలో బలమైన నాయకులు కూడా ఉండడం గమనార్హం. గతంలో ఎంపీగా కొనసాగిన ముఖ్యనేతలు రేవంత్ రెడ్డి (మల్కాజ్ గిరి) కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి (భువనగిరి), ఉత్తమ కుమార్ రెడ్డి(నల్లగొండ) ఈ సారి అసెంబ్లీ టికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని బలంగా నమ్ముతున్న వారు ఈ సారి శాసన సభ ఎన్నికల్లో తమ

వివరాలు 2లో..

## మాదాపూర్ డ్రగ్స్ కేసులో హీరో నవదీప్ కు నోటీసులు

### మాదాపూర్ డ్రగ్స్ కేసులో నవదీప్ పై ఆరోపణలు

### 41ఏ కింద నవదీప్ కు యాంటీ నార్కోటిక్ బ్యూరో నోటీసులు

### ఈ నెల 23న విచారణకు రావాలని స్పష్టీకరణ

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మాదాపూర్ డ్రగ్స్ కేసులో కీలక పరిణాణం చోటు చేసుకుంది. టాలీవుడ్ హీరో నవదీప్ కు నార్కోటిక్ బ్యూరో పోలీసులు నోటీసులు ఇచ్చారు. 41ఏ కింద నోటీసులు ఇచ్చిన పోలీసులు.. 2023 సెప్టెంబర్ 23న విచారణ కు హాజరు కావాలని ఆదేశించారు. హెచ్ న్యూ ఆఫీస్ లో విచారకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు పోలీసులు. మాదాపూర్ డ్రగ్స్ కేసులో A-29 గా నవదీప్ ను చేర్చారు పోలీసులు. నవదీప్ తన ఫ్రెండ్ రామ్ చంద్ తో కలిసి డ్రగ్స్ తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో ఇప్పటికే పోలీసులు రామ్‌చంద్ అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు. కాగా నవదీప్ కు 41 A కింద నోటీసులు ఇచ్చి విచారణ జరపాలని తెలంగాణ హైకోర్టు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. మాదాపూర్‌లోని ఫ్రెష్ లివింగ్ అపార్ట్‌మెంట్స్‌లో ఉన్న ఫ్లాట్‌లో 2023 ఆగస్టు 31న జరిగిన డ్రగ్ పార్టీ తీగ లాగిన టీఎస్ నాబ్ అధికారులు మరో ఎనిమిది మంది నిందితులను అరెస్టు చేశారు. వీరిలో నైజీరియన్లతో పాటు టాలీవుడ్‌కు చెందిన వాళ్లు



ఉన్నారు. ఈ కేసులో పట్టుబడిన రామ్ చంద్ విచారణ లోనే నటుడు నవదీప్ పేరు వెలుగులోకి వచ్చింది. రామ్‌చంద్ తన వాంగ్మూలం లో నవదీప్ సైతం తనతో కలిసి మాదకద్రవ్యాలు సేవించినట్లుగా వెల్లడించాడు.

### మాదాపూర్ డ్రగ్స్ కేసులో ముగ్గురికి ముందస్తు బెయిల్

మాదాపూర్ డ్రగ్స్ కేసులో కీలక పరిణాణం చోటు చేసుకుంది. ఈ కేసులో ముగ్గురికి ముందస్తు బెయిల్ మంజూరు చేసింది తెలంగాణ హైకోర్టు. ఈవెంట్ ఆర్గనైజర్ కలహర్ రెడ్డితో పాటుగా స్నార్ట్ పబ్ యజమానికి, మరొకరికి ముందస్తు బెయిల్ ఇస్తూ 2023 సెప్టెంబర్ 21 గురువారం రోజున ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా వీరిని సెప్టెంబర్ 26న పోలీసుల ముందు సరెండర్ కావాలని ఆదేశించింది. వీరిని అరెస్ట్ చేసి బెయిల్ మంజూరు చేయాలని పోలీసులను కోర్టు ఆదేశించింది. ప్రతి సోమవారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలీసుల ముందు హాజరు కావాలని తెలిపింది. డ్రగ్స్ కేసులో ఈ ముగ్గురు వినియోగదారులుగా ఉన్నారు.

## కెనడాలో ఉగ్రవాదిని చంపింది మేమే

### లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటన

- సుఖ్దూల్ సింగ్ ను తామే అంతమొందించినట్టు ప్రకటన
- అతడు ఎంతో మంది జీవితాలను నాశనం చేసినట్టు ఆరోపణ
- శత్రువులు ఎక్కడ దాగినా ప్రశాంతంగా ఉండలేరని హెచ్చరిక

వివరాలు 2లో..



## ఓటర్ నమోదుకు ఆధార్ తప్పనిసరి కాదు

### స్పష్టం చేసిన కేంద్ర ఎన్నికల సంఘం

- సుప్రీంకోర్టుకు అండర్ టేకింగ్ సమర్పించిన కేంద్ర ఎన్నికల సంఘం
- ఓటర్ నమోదుకు ఆధార్ ఐచ్ఛికమని స్పష్టీకరణ
- ఇప్పటికే 66 కోట్లకు పైగా ఆధార్ కార్డులను ఓటర్ కార్డులతో జత చేసినట్లు వెల్లడి

వివరాలు 2లో..




## బీజేపీ నేతల ఢిల్లీ బాట : అగ్రనేతలను కలుస్తున్న టికెట్ ఆశావహులు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** బీజేపీలో అసెంబ్లీ టికెట్లకు బారీ డిమాండ్ ఏర్పడింది. టికెట్ కోసం తమ వంతు ప్రయత్నాలు చేసుకునేందుకు పలువురు నేతలు ఢిల్లీ బాట పట్టారు. ఇక్కడ రాష్ట్రంలో ఓ వైపు దరఖాస్తు ఫారాల స్క్రూట్నీ జరుగుతున్న తరుణంలో నేతలు హస్తినబాట పట్టడం గమనార్హం. మహిళా బిల్లు నేపథ్యంలో ఢిల్లీలోనే ఉన్న బీజేపీ

వివరాలు 2లో..



## కూలీ అవతారంలో రాహుల్‌గాంధీ..

### రైల్వే స్టేషన్‌లో సూట్‌కేసు మోసిన కాంగ్రెస్ అగ్రనేత..

### ఢిల్లీలోని ఆనంద్ విహార్ రైల్వే స్టేషన్‌ను సందర్శించిన రాహుల్‌గాంధీ

### ఎరుపు రంగు కూలీ షర్ట్, చేతికి బ్యాడ్జ్ ధరించిన కాంగ్రెస్ నేత

### పోర్టర్ల సమస్యలను శ్రద్ధగా విన్న వయనాడ్ ఎంపీ

### వారి గదికి వెళ్లి పరిశీలన

వివరాలు 2లో..

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ రైల్వే స్టేషన్‌లో కూలీ అవ తా రం ఎత్తి సూట్‌కేసు మో శారు. ఈ రోజు ఢిల్లీలోని ఆనంద్ విహార్ రైల్వే స్టేషన్‌ను సందర్శించిన రాహుల్ అక్కడి పోర్టర్లను కలిశారు. ఎరుపు రంగు కూలీ షర్ట్, చేతికి బ్యాడ్జ్ ధరించి తలపై లగేజీ పెట్టుకుని మోశారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియా లో వైరల్



## అంతర్జాతీయంగా పోతోన్న మీ పరువు గురించి ఆలోచించండి

### కెనడాకు భారత్ చురక

- తీవ్రవాదులకు, అతివాదులకు స్వర్గధామంగా కెనడా మారిందన్న అరింధమ్ బాగ్చి
- ఖలిస్థానీ వేర్పాటువాది హర్దీప్ ఘటనపై ఎలాంటి సమాచారం ఇవ్వలేదని వ్యాఖ్య
- కెనడాలోని భారత వ్యతిరేక శక్తులకు సంబంధించి ఆధారాలు ఇచ్చామని వెల్లడి
- అయినా కెనడా నుంచి ఎలాంటి స్పందన లేదని ఆగ్రహం
- భద్రతాపరమైన కారణాలతోనే వీసా సర్వీసులను నిలిపేసినట్లు స్పష్టీకరణ

వివరాలు 2లో..



## దందాల తలసాని..

### మంత్రి తలసాని అక్రమాలు చిట్టా విప్పిన కాంగ్రెస్!

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ 'ఛార్జ్ షీట్' విడుదల చేసింది. 'దందాల తలసాని.. పనేదైనా-పథకమైదైనా నా వాటా 30 శాతం' ముట్టజెప్పుకోవా ల్సిందే అని పేర్కొంటూ ఈ ఛార్జ్ షీట్‌ను గురువారం విడుదల చేశారు. తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను తరిమికొడదాం.. సనత్ నగర్

వివరాలు 2లో..



# దందాల తలసాని..

- మొదటి పేజి తరువాయి

నియోజకవర్గాన్ని కాపాడుదాం బై బై శ్రీనివాస్ యాదవ్ అంటూ మొత్తం 9 అంశాలతో కూడిన ఛార్జిషీట్ పత్రాన్ని తెలంగాణ కాంగ్రెస్ తన అధికారిక ట్విట్టర్‌లో షేర్ చేసింది. ఈ ఛార్జిషీట్‌లో పలు సంచలన ఆరోపణలు చేశారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ ఇన్ సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడి నెక్లెస్ రోడ్డులోని థ్రిల్ సిటీ ప్రాజెక్టును 99 ఏళ్ల లీజుకు తన కుమారుడు సాయి కిరణ్ యాదవ్‌కు మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు కట్టబెట్టారు.

ఆ ప్రాజెక్ట్ ద్వారా కోట్లు కొల్లగొట్టేందుకు పథకం పన్నారు. అలాగే తలసాని సాయికి రణ్ యాదవ్, అతని స్నేహితులు 2022లో హెూలీ వేడుకల సందర్భంగా సినీ నటి కుమార్తె సుప్రీతపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని. దీనిపై రాంగోపాల్ పేట పోలీస్ స్టేషన్‌లో బాధితురాలి తల్లి ఫిర్యాదు చేస్తే మంత్రి వాళ్లను బెదిరించి తన కొడుకు దుశ్చర్యను బయటకు రాకుండా సెటిల్ చేశాడని ఆరోపించారు. సొంత నియోజకవర్గంతో పాటు జీహెచ్‌ఎంసీ పరిధిలోని ఎమ్మెల్యే క్వార్టర్స్, మల్లాపూర్, గచ్చిబౌలి చుట్టుపక్కల విల్లాలు, అపార్టుమెంట్లలో మంత్రి ఆయన సోదరులు క్యాసినో గ్యాంబ్లింగ్ లాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిర్వహిస్తున్నారని వీటిపై ఎవరైనా ఫిర్యాదు చేయడానికి ప్రయత్నిస్తే వారిని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు.

సనత్ నగర్ నియోజకవర్గంలో మంత్రి, ఆయన సోదరులు రౌడీ దర్బార్ నడుపుతున్నారు. మంత్రి, ఆయన సోదరులు తలసాని ధర్మేంద్ర, తలసాని మహేష్ యాదవ్‌ల ద్వారా 2019లో మనీలాండరింగ్ లాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారు. సనత్ నగర్ బ్రిడ్జి పరిధిలో తమ అనుచరుల ద్వారా గంజాయి మాఫియాను నడుపుతూ భారీగా లావాదేవీలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. తలసాని నియోజకవర్గంలోని ప్రజలకు అందుబాటులో ఉండకుండా మారేడ్‌పల్లిలోని తన బంగ్లాలో సేదతీరుతూ కాలక్షేపం చేస్తున్నాడని. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఆయన బంగ్లాకు వెళ్లి గంటలు తరబడి బయటే వేచి చూసినా ఎమ్మెల్యేకు చీమకుట్టినట్లైనా లేదని ఈ ఛార్జిషీట్‌లో ధ్వజమెత్తారు.

# కాంగ్రెస్‌లో బుజ్జగింపులు షురూ..

# నెక్ట్స్ ఎంపీ టికెట్ లేదా ఎమ్మెల్సీ ఇస్తాం

- మొదటి పేజి తరువాయి

అదృష్టాన్ని పరీక్షించు కోవాలనుకుంటున్నారు. రేవంత్ రెడ్డి కొడంగల్ నుంచి, హుజూర్ నగర్ నుంచి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్లగొండ నుంచి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి టికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. దాదాపు వీళ్ల టికెట్లు ఖరారైనట్టుగా ప్రచారం జరుగుతోంది. కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, నిజామాబాద్ మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ ఈ సారి అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగాలనుకుంటున్నారు. హుస్నాబాద్ స్థానం నుంచి పొన్నం ప్రభాకర్ దరఖాస్తు చేసుకున్నారు. ఇక్కడి నుంచి 2014 ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలైన ప్రవీణ్ రెడ్డి కూడా పోటీకి సిద్ధమవుతున్నారు. ఆయన ఈ పాటికే వాల్ రైటింగ్స్ సైతం చేయిస్తున్నారు. ఆ ఎన్నికల్లో ఆయనకు 62 వేల ఓట్లు పోలవడం గమనార్హం. 2018లో మహాకూటమి పొత్తులో భాగంగా ఈ స్థానాన్ని కాంగ్రెస్ సీపీఐకి కేటాయించింది. ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన చాడ వెంకటరెడ్డి ప్రస్తుత ఎమ్మెల్యే ఒడితెల సతీశ్ కుమార్ చేతిలో ఓటమి పాలయ్యారు. 2019 పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ లోక్ సభ నియోజకవర్గం నుంచి ఎంపీగా పోటీ చేసిన పొన్నం ప్రభాకర్ 1.79 లక్షల ఓట్లు సాధించారు. ఈ సారి ఎలాగైనా హుస్నాబాద్ నుంచి పోటీ చేయాలని భావిస్తున్నారు. అయితే ఇదే స్థానాన్ని పొత్తులో భాగంగా సీపీఐ అడిగే అవకాశం ఉంది. ఇక్కడి నుంచి చాడా వెంకట్ రెడ్డి పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. సీపీఐతో పొత్తు కోసం హుస్నాబాద్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ వదులుకుంటుందా..? అన్నది చర్చనీయాంశంగా మారింది. ఎల్బీనగర్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసేందుకు నిజామాబాద్ మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ దరఖాస్తు చేసుకున్నారు. ఇక్కడి నుంచి మల్ రెడ్డి రాంరెడ్డి టికెట్ ఆశిస్తున్నారు. ఇటీవల గాంధీ భవన్ లో గో బ్యాక్ మధుయాష్కీ అంటూ పోస్టర్లు వెలిశాయి. ప్యారాచూట్ లీడర్ అంటూ పోస్టర్లలో పేర్కొనడం కలకలం రేపింది. ఆ సందర్భంగా తనది ఎల్బీనగర్ సెగ్మెంటే అని మధుయాష్కీ గౌడ్ క్లారిటీ ఇచ్చారు. మల్కాజ్ గిరి టికెట్ ఆశిస్తున్న నందికంటి శ్రీధర్ ఇప్పటికే తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. వాల్ రైటింగ్స్ పూర్తి చేసిన శ్రీధర్.. పండుగలు, పబ్బాలకు, అగ్రనేతలు వచ్చినప్పుడు భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నారు. మంత్రి హరీశ్? రావును ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన సిట్టింగ్ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కాంగ్రెస్ పార్టీలో చేరితే ఆ టికెట్ ను ఆయనకు కేటాయించే అవకాశం ఉంది. జూబ్లీ హిల్స్ స్థానాన్ని క్రికెటర్ అజారుద్దీన్, మాజీ మంత్రి దివంగత పీజేఆర్ తనయుడు విష్ణువర్ధన్ రెడ్డి, ఆమేర్ జావిద్ ఆశిస్తున్నారు. అలాగే జనగామ నుంచి పొన్నాల లక్ష్మయ్య, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి బరిలోకి దిగాలనుకుంటున్నారు. పరకాల నుంచి కొండా మురళీధర్ రావు, ఇనగాల వెంకట్రామిరెడ్డి పోటీ చేసేందుకు దరఖాస్తు చేసుకున్నారు. వరంగల్ వెస్ట్ నుంచి సీనియర్ నేతలు జంగా రాఘవరెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి పోటీ పడుతున్నారు. వనపర్తి స్థానం నుంచి మాజీ మంత్రి జీ చిన్నారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనా రెడ్డి టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. కొల్లాపూర్ నుంచి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, జగదీశ్వర్ టికెట్ కోసం పోటీ పడుతున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు రేణుకా చౌదరి, టాస్క్ ఫోర్స్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ అసెంబ్లీ టికెట్ల కోసం దరఖాస్తు చేసుకోలేదు. రేణుకాచౌదరి ఖమ్మం లోక్ సభ, చామల కిరణ్? కుమార్ భువనగిరి ఎంపీ టికెట్ ఆశిస్తున్నట్టు తెలుస్తోంది. బలమైన లీడర్లు పోటీ పడుతున్న అసెంబ్లీ టికెట్లను ఓ కొలిక్కి తెచ్చే పనిలో కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ నిమగ్నమైనట్టు తెలుస్తోంది. ఇందుకోసం సంప్రదింపులు ప్రారంభించింది. ఇద్దరితోనూ మాట్లాడి ఎంపీ లేదా ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తామని బుజ్జగించేందుకు రెడీ అవుతున్నది. ఏక పక్షంగా టికెట్ కేటాయిస్తే రెబల్ గా బరిలోకి దిగడం వల్ల పార్టీకి నష్టం జరుగుతుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. కీలకమైన సెగ్మెంట్లలో బలమైన అభ్యర్థిని బరిలోకి దింపడం, తిరుగుబాటు అభ్యర్థులు బరిలో లేకుండా చూసుకోవడం ఇప్పుడు కాంగ్రెస్ నాయకత్వం ముందున్న టాస్క్.

# విమర్శలు చేసుకున్నా మోడీ, కేసీఆర్ లక్ష్యం ఒక్కటే..

- మొదటి పేజి తరువాయి

సీఎం కేసీఆర్‌లకు అదిపెద్ద సవాల్ ఉపాధి కల్పన అన్నారు. ఉద్యోగాల రూపకల్పన సంపద సృష్టించి మళ్లీ అదే ప్రజలకు వినియోగించాలంటే ప్లాన్ ఉండాలన్నారు. దేశంలో ఎక్కడా లేని అనుకూలతలు తెలంగాణలో ఉన్నాయని, వేగంగా పారిశ్రామికీకరణ, ఉపాధి కల్పనలో తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందనడం నిర్వివాదమని పేర్కొన్నారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వానికి పడదని, తెల్లారిలేస్తే మేమూ, వాళ్లూ తిట్టుకుంటాం.. విమర్శలు చేసుకుంటాం.. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఎప్పుడు ఏదో గొడవ నడుస్తూనే ఉంటుంది.. అయినప్పటికీ ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో నంబర్‌వన్ ఎవరని అడిగితే తెలంగాణ అని వాళ్లు కూడా ఒప్పుకునే పరిస్థితిని సీఎం కేసీఆర్ తీసుకొచ్చారన్నారు. తలసరి ఆదాయంలో తెలంగాణ నంబర్‌వన్‌గా ఉందన్నారు. దేశ సగటు తలసరి ఆదాయం 1,49, 000 ఉండగా.. తెలంగాణ తలసరి ఆదాయం రూ.3,17, 000గా ఉందన్నారు. సమర్థవంతమైన నాయకత్వం ఉంటే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని తెలంగాణ ప్రభుత్వం నిరూపిస్తోందన్నారు. ప్రపంచానికి వ్యాక్సిన్ రాజధానిగా హైదరాబాద్ మారిందని పేర్కొన్నారు. ప్రపంచంలో తయారయ్యే వ్యాక్సిన్లలో 33 శాతం హైదరాబాద్ జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి అవుతున్నాయన్నారు. ఏడాదికి 900 కోట్ల వ్యాక్సిన్లు ఉత్పత్తి అవుతున్నాయని, వచ్చే ఏడాది నుంచి 1400 కోట్ల వ్యాక్సిన్లు ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతాయని అన్నారు. ప్రపంచ వ్యాక్సిన్ల ఉత్పత్తిలో 50 శాతం మనదే అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. నిపుణులైన యువకులు ఉండటం, వాళ్లను చూసి కంపెనీలు ఇక్కడికి రావడం, వారికి ప్రభుత్వం సహకరించడమే కారణమని వెల్లడించారు.

# అంతర్జాతీయంగా పోతోన్న మీ పరువు గురించి ఆలోచించండి

ఖలిస్థానీ వేర్పాటువాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యతో తమకు సంబంధాలు అంటగట్టడంపై, అలాగే కెనడాలో ఖలిస్థానీ తీవ్రవాదంపై ఆ దేశం వ్యవహరిస్తోన్న తీరుపై భారత్ మరోసారి తీవ్రంగా స్పందించింది. ఆ దేశం తీవ్రవాదులకు, అతివాదులకు స్వర్గధామంగా మారిందని కేంద్ర విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి మండిపడ్డారు. హర్దీప్ హత్య వెనుక భారత్ హస్తం ఉండవచ్చునని ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన వ్యాఖ్యలు రాజకీయ ప్రేరేపితమని ఆరోపించారు. హర్దీప్ ఘటన గురించి ఆ దేశం తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదన్నారు.

కానీ కెనడాలో జరుగుతోన్న నేరపూరిత కార్యకలాపాలు, వ్యతిరేక శక్తులకు సంబంధించి ఎన్నో ఆధారాలను తాము ఆ దేశానికి ఇచ్చామన్నారు. తమకు 20 నుంచి 25 మంది వ్యక్తులను అప్పగించాలని తాము కెనడాను కొన్నేళ్లుగా కోరామని, కానీ ఆ దేశం నుంచి ఎలాంటి స్పందన రాలేదన్నారు. భారత్ డిమాండ్లపై కెనడా ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. కెనడా వ్యవస్థీకృత నేరాలకు అడ్డాగా మారుతోందని, తీవ్రవాదులు, అతివాదులకు స్వర్గధామంగా ఉంటోందన్నారు. అంతర్జాతీయంగా ఆ దేశం పరువు పోతోందని, దీని గురించి ఆలోచించాలన్నారు.

వీసా సర్వీసుల నిలిపివేతపై కూడా అరిందమ్ స్పందించారు. భద్రతాపరమైన పరిస్థితుల కారణంగా కెనడియన్లకు వీసాలను నిలిపివేశామన్నారు. ఇతర దేశాల నుంచి దరఖాస్తు చేసుకునే కెనడియన్లకు కూడా వీసాలు ఇవ్వలేమన్నారు. వారు భారత్‌కు రాకుండా అడ్డుకోవడం తమ విధానం కాదని స్పష్టం చేశారు. సస్పెన్షన్ ఉత్తర్వుకు ముందు జారీ అయిన వారు ఎప్పుడైనా రావొచ్చునని చెప్పారు.

కెనడాలో ఉన్న మన దౌత్యవేత్తల కంటే భారత్‌లో ఉన్న ఆ దేశ దౌత్యవేత్తలు ఎక్కువ అని, ఇరుదేశాల మధ్య సమానత్వం ఉండాలన్నారు. భారత అంతర్గత వ్యవహారాల్లో కెనడా దౌత్యవేత్తలు జోక్యం చేసుకుంటున్నారన్నారు. కెనడా భారత్‌లోని తమ దౌత్య సిబ్బందిని తగ్గించుకోవాలని సూచించారు. మన వద్ద ఉన్న విదేశీ దౌత్యవేత్తలకు పూర్తి భద్రత కల్పిస్తున్నామని, కెనడా దౌత్యవేత్తల పట్ల అంతే నిబద్ధతతో ఉన్నామన్నారు. కెనడా కూడా మన దౌత్యవేత్తల భద్రత పట్ల అంతే నిబద్ధతతో ఉండాలన్నారు.

# కెనడాలో ఉగ్రవాదిని చంపింది మేమే

కెనడాలో ఉగ్రవాది సుఖ్దూల్ సింగ్ హత్య తమ పనే అంటూ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటన విడుదల చేసింది. ఈ మేరకు ఫేస్ బుక్ లో ఓ పోస్ట్ పెట్టింది. ఖలిస్థాన్ ఉగ్రవాది అర్షదీప్ సింగ్ అలియాస్ అర్ష దాలా అనుచరుడైన సుఖ్దూల్ సింగ్ కెనడాలోని విన్నిపెగ్ పట్టణంలో హత్యకు గురయ్యాడు. రెండు గ్యాంగుల మధ్య గొడవలో భాగంగా ఇది చోటు చేసుకుంది.

"గ్యాంగ్ స్టర్లు అయిన గుర్లాల్ బ్రార్, విక్కీ మిడ్ ఖేరా హత్యల్లో సుఖ్దూల్ సింగ్ (సుఖ దునుకే) ప్రధాన పాత్ర పోషించాడు. సుఖ్దూల్ విదేశాల్లో ఉంటున్నా కానీ, వీరి హత్యలకు ప్రణాళిక రచించాడు" అని లారెన్స్ గ్యాంగ్ పేర్కొంది. సుఖ్దూల్ సింగ్ డ్రగ్స్ కు బానిస అయ్యి, ఎంతో మంది జీవితాలు ఛిన్నాభిన్నం కావడానికి కారకుడైనట్టు తెలిపింది. అతడు చేసిన పాపాలకు అంతిమ శిక్ష పడినట్టు పేర్కొంది. దేవిందర్ బంబిహ గ్యాంగ్ కు చెందిన సుఖ్దూల్ సింగ్.. మరో గ్యాంగ్ స్టర్ అయిన సందీప్ నంగాల్ అంబియాను సైతం హత్య చేసినట్టు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేర్కొంది. భారత్ లో అయినా, మరో దేశంలో అయినా ప్రశాంతంగా ఉండలేరంటూ శత్రువులకు హెచ్చరిక జారీ చేసింది. లారెన్స్ బిష్ణోయ్ ప్రస్తుతం డ్రగ్స్ స్మగ్లింగ్ కేసులో భాగంగా అహ్మదాబాద్ జైలులో ఉన్నాడు. ఈ కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ విచారణ నిర్వహిస్తోంది.

## ఓటర్ నమోదుకు ఆధార్ తప్పనిసరి కాదు

హైదరాబాద్ :ఓటరు నమోదు కార్యక్రమానికి ఆధార్ కార్డు తప్పనిసరికాదని, అది ఐచ్ఛికమని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఈ మేరకు ఫారమ్ 6బీలో అవసరమైన

మార్పులు చేస్తామని సర్వోన్నత న్యాయస్థానంకు తెలిపింది. ఓ రిట్ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టుకు అండర్ టేకింగ్‌ను సమర్పించింది. ఇప్పటికే 66 కోట్లకు పైగా ఆధార్ కార్డులను ఓటర్ కార్డులతో జత చేసినట్లు తెలిపింది. రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్ట్రోరల్స్ సవరణ రూల్స్ 2022 కింద ఆధార్ తప్పనిసరి కాదని పేర్కొంది.

ఎన్నికల గుర్తింపుకార్డుతో ఆధార్ నెంబర్‌ను అనుసంధానం చేసేందుకు వీలుగా కేంద్రం గత ఏడాది జూన్‌లో ఓటర్ల నమోదు (సవరణ) రూల్స్ 2022ని నోటిఫై చేసింది. తెలంగాణ కాంగ్రెస్ నేత నిరంజన్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది.

ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘం అండర్ టేకింగ్‌ను సమర్పించింది.

అండర్ టేకింగ్‌లో ఫారం 6, ఫారమ్ 6బీలో అవసరమైన మార్పులు చేస్తామని తెలిపింది. ఓటర్ల నమోదు (సవరణ) రూల్స్ 2022లోని రూల్ 26బీ ప్రకారం ఆధార్ నెంబర్ సమర్పణ తప్పనిసరి కాదని తెలిపింది.

## కెనడాలో మరో ఖలిస్థాన్ ఉగ్రవాది హత్య

- మొదటి పేజి తరువాయి

సుఖ్దూల్ సింగ్ గతంలో పంజాబ్ నుంచి కెనడాకు పరారైన వ్యక్తి. అతడిపై ఏడు క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఫోర్జరీ డాక్యుమెంట్ల ఆధారంగా 2017లో పాస్ పోర్ట్ సంపాదించి కెనడాకు పారిపోయాడు. ఇందుకు ఇద్దరు పోలీసులు సహకరించారు. అనంతరం ఆ ఇద్దరు పోలీసుల అరెస్ట్ కు గురయ్యారు. ఈ ఏడాది జూన్ లో ఖలిస్థాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు గురికాగా, దీని వెనుక భారత్ ప్రమేయం ఉందంటూ కెనడా ప్రధాని ట్రూడూ ఆరోపించడం తెలిసిందే. ఇది రెండు దేశాల మధ్య దౌత్య యుద్ధానికి దారితీసింది. ఇదే సమయంలో మరో ఖలిస్థాన్ అనుకూల ఉగ్రవాది హత్యకు గురికావడం గమనార్హం.

## బీజేపీ నేతల ఢిల్లీ బాట : అగ్రనేతలను కలుస్తున్న టికెట్ ఆశావహులు

- మొదటి పేజి తరువాయి

జాతీయ కార్యదర్శి బండి సంజయ్ ని, బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డిని కలుస్తూ తమకు టికెట్ వచ్చేలా చూడాలని కోరుతున్నారు. ఢిల్లీ వెళ్లినవారిలో నర్సాపూర్ నుంచి టికెట్ ఆశిస్తున్న గోపి, జూబ్లీహిల్స్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకునన లంకల దీపక్ రెడ్డి, షాద్ నగర్ టికెట్ ఆశిస్తున్న మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి కుమారుడు మిథున్ రెడ్డి, పటాన్ చెరు కోసం దరఖాస్తు చేసుకున్న గడీల శ్రీకాంత్ గౌడ్, పరిగి టికెట్ ఆశిస్తున్న కిరణ్ గౌడ్, కంటోన్మెంట్ టికెట్ ఆశిస్తున్న సంధ్య థియేటర్ యజమాని శివ ఉన్నారు. అందోల్ టికెట్ తన తండ్రికే కేటాయించాలని బాబు మోహన్ కుమారుడు ఉదయ్ బీజేపీ ముఖ్యనేతలను కలిసి వేడుకుంటున్నారని సమాచారం.

## కూలీ అవతారంలో రాహుల్‌గాంధీ..

- మొదటి పేజి తరువాయి

అవుతోంది. పోర్టర్లతో మాట్లాడిన రాహుల్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారుండే గదికి వెళ్లి పరిశీలించారు. వారిపక్కన కూర్చుని సమస్యలు ఆరా తీశారు. ఈ సందర్భంగా కూలీలు రాహుల్‌తో కలిసి సెల్ఫీ దిగారు. ఆయనను ప్రశంసిస్తూ పోర్టర్లు నినాదాలు చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోను కాంగ్రెస్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది. ప్రజానేత రాహుల్‌గాంధీ ఆనంద్ విహార్ రైల్వే స్టేషన్‌లో పోర్టర్లను కలిశారని తెలిపింది. రాహుల్‌ను కలవాలని ఉందంటూ పోర్టర్లు ఇటీవల పేర్కొన్న వీడియో ఒకటి వైరల్ అయింది. ఈ నేపథ్యంలో రాహుల్ ఈ రోజు రైల్వే స్టేషన్‌కు వెళ్లి వారిని కలిసి మాట్లాడారు. వారు చెప్పింది శ్రద్ధగా విన్నారు. భారత్ జోడో యాత్ర కొనసాగుతుందని ఈ సందర్భంగా కాంగ్రెస్ పేర్కొంది.

## వినాయకుడి పూజలో శ్రీధర్ రెడ్డి



పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నంబర్ 15 %జ% బ్లాకులోని ఎడ్ల సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం పూజలో పాపిరెడ్డి నగర్ కంటేస్టెడ్ అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి నీ మరియు ఇతర నాయకులు సంపత్ రెడ్డి శాలువాలతో సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ.. దేవుడి ఆశీస్సులు అన్ని వేళలా కాపాడాలని, ముందు మొక్కుల వారు వినాయకుడిని దర్శించుకుంటే సర్వ సిద్దులు వరిస్తాయని అన్నారు. కార్యక్రమం లో సీనియర్ నాయకులు ఈ రెడ్డి దేవేందర్ రెడ్డి, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి,మాయ బాలనర్సయ్య, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి,మల్లేశ్ యాదవ్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



మారుతున్న వాతావరణం దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిన ఎంతైనా అవసరం ఉందని అల్లాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలి లక్ష్మణ్ అన్నారు. మునిపల్లి మండల మెడికల్ ఆఫీసర్ సంధ్యారాణి, విజయలక్ష్మి, సూపర్వైజర్ చంద్రబానులు గురువారం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు మెడికల్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు నీలి లక్ష్మణ్ మాట్లాడుతూ.. తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆరోగ్యంతో పాటు ఇతర వసతులు ఎన్నో కల్పిస్తున్నామని, పాఠశాలలో చదివిన విద్యార్థులు మంచి ర్యాంకులు సాధిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల సమ్మె



**శుభ తెలంగాణ :**సంగారెడ్డి జిల్లాలో గురువారం ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు మరియు డిపిఎంతో సంగారెడ్డి జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో సమ్మె నోటీస్ గౌరవ డిపిఓ గారు లేనందు ఏఓకి డిపిఎం,తోకలిసి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఐదు రోజుల తర్వాత ఎలాంటి స్పందన రాకపోతే సమ్మె బాట పడతామని అన్నారు, ఈ కార్యక్రమంలో డిపిఎం వినోద్ కుమార్, జిల్లా అధ్యక్షులు సాయిబాబు, కమిటీ సభ్యులు రవి, సంతోష్ శ్రీనివాస్, రాయికోడ్ మండల ఆపరేటర్లు అనిల్, జహీర్, మరి ఇతర మండల ఆపరేటర్లు పాల్గొన్నారు.

# వినాయక మండపం వద్ద నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ.



హైదరాబాద్ సిటీ బ్యూరో **శుభ తెలంగాణ** :ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ కాలనీ లో వినాయక చవితి పర్వదినంను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రసాద్ ,%వీణ% ఇబ్రహీం,కాలనీ వాసులు జగదీష్, సత్యనారాయణ,శంకర్ గౌడ్, అశోక్, విరేశం, శరన్నప్ప, రామ కృష్ణ, రఘుపతి ,శశికళ మరియు తదితరులు పాల్గొన్నారు.

# స్థానికేతరులకు డబుల్ బెడ్ రూమ్ లను కేటాయించిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం

- తీవ్రంగా ఖండించిన జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు
- స్థానిక ప్రజలకే కేటాయించాలని డిమాండ్




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శుభ తెలంగాణ :**మేడ్చల్ జిల్లా కాప్రా మండల్ జవహార్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిసిసి రాష్ట్ర నాయకులు డాక్టర్ గడ్డం శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ, జవహార్ నగర్ లో డబల్ బెడ్ రూమ్ లు స్థానికులకు కేటాయించాలని, స్థానికేతర్లకు కేటాయించడం పట్ల ఆగ్రంహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షురాలు బుద్ధనేని అనంతలక్ష్మి, ఎస్సీ సెల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గండి సునీత, జవహర్ నగర్ అధ్యక్షురాలు చింత విజయ,ఓ బి సి సెల్ అధ్యక్షుడు గజ్వేల్ శంకర్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మనపల్లి విద్యార్థినికి స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశం

- ప్రధానోపాధ్యాయులు రాయిపల్లి యాకయ్య



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొమ్మనపల్లిలో నాలుగవ తరగతి చదువుతున్న గుగులోతు ప్రత్యూష అనే విద్యార్థినికి కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశం లభించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయిపల్లి యాకయ్య తెలిపారు
ఈ మధ్య జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో హకీంపేటలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి కరీంనగర్లో సీటు సాధించినట్లు తెలిపారు ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యూషను మరియు వారి తల్లిదండ్రులు మోహన్ రజితలను గ్రామ సర్పంచ్ రమేష్ గ్రామస్తులతో కలిసి అభినందించారు
ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు యాకయ్య గారు మాట్లాడుతూ గతంలో ఈ పాఠశాల నుండి వైశాలి శ్రీలత గీతాంజలి కూడా స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశం పొందినట్లు వారిని స్ఫూర్తిగా తీసుకొని ఈ అమ్మాయి కూడా బాగా రాణిస్తున్నట్లు చెప్పారు వీడితోపాటుగా పలు రెసిడెన్షియల్ పాఠశాలలో ఈ పాఠశాల నుంచి పలువురు విద్యార్థులు సీట్లు సాధించినట్లు ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో కారోబార్ బి కు బిచ్చ ప వీరు భగ్య లక్ష్మ జ్యోతి శాంతి రజిత విద్యార్థులు పాల్గొన్నారు

# మానవసంబంధాల ఔన్నత్యమే గురజాడ సాహిత్యం...



**హైదరాబాద్, సెప్టెంబర్ 21,(శుభ తెలంగాణ)**మానవ సంబంధాలను సూటిగా,శక్తివంతంగా చెప్పడంలో గురజాడ అప్పారావు ఎంతో విజయవంతం అయ్యారని,దాని ద్వారా మానవ సంబంధాల ఔనత్యాన్ని సాహిత్యంలో ప్రతిఫలింపజేశారని హెచ్ సి యు వైస్ ఛాన్సలర్ ఆచార్య బిజె రావు వ్యాఖ్యానించారు.తెలుగు శాఖ,హెచ్ సి యు గురజాడ ఫౌండేషన్ అమెరికా వారి సంయుక్త నిర్వహణలో రెండు రోజుల పాటు జరిగే 'మహాకవి గురజాడ అప్పారావు జీవితం, రచనలు ' జాతీయ సదస్సు ప్రారంభ సభలో గురువారం నాడు హెచ్ సియు వైస్ ఛాన్సలర్ ఆచార్య బిజె రావు ముఖ్యఅతిథిగా పాల్గొని,గురజాడ కథామంజరి పుస్తకం,దార్ల వెంకటేశ్వరరావు నెమలికన్నులు గ్రంథాల్ని ఆవిష్కరించి, గురజాడ సాహిత్యంపై విశేషంగా కృషిచేసిన కీ.శే.వేదగిరి రాంబాబు సతీమణి శ్రీమతి సంధ్యారాణిని సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురజాడ దేశమంటే కేవలం మట్టిమాత్రమేకాదనీ, దేశమంటే మనుషులు కూడా అనే దృష్టితో మానవత్వ పతాకాన్ని ఆవిష్కరించారని అన్నారు.సులభమైన మాటల్లో సూటిగా చెప్పడం గురజాడ అప్పారావు శైలి ప్రత్యేకత అని,పాఠశాలలో చదువుకున్నప్పుడే గురజాడ వారి దేశభక్తి గేయం గుండెల్లో సూటిగా దూసుకుపోయిందని ఆయన వ్యాఖ్యానించారు.ఈ ప్రారంభ సభకు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించి,మూడుతరాల వారు ఈ సదస్సులో పాల్గొంటున్నారని,యువతకు అధికప్రాధాన్యాన్నిస్తూ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గురజాడ వారి జీవితంలోని అనేక అంశాలపై మరింత స్పష్టత రావాల్సి ఉందని,ఆయన ప్రయోగించిన ప్రతి పదానికి ఎంతో నేపథ్యం ఉందని ఆచార్య ఏల్చూరి మురళీధరరావు అన్నారు.గురజాడ రచనలపై వాద వివాదాలు,విమర్శలు ఉన్నప్పటికీ, కులం,మత,ప్రాంతాలకు అతీతంగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని గౌరవ అతిథిగా పాల్గొన్న డీన్,స్కూల్ ఆఫ్ హ్యూమానిటిస్ ఆచార్య వి.కృష్ణ అన్నారు.విశిష్ట అతిథిగా అమెరికా నుండి పాల్గొన్న గురజాడ ఫౌండేషన్ వ్యవస్థాపకులు,ప్రకాశిక త్రైమాసిక పత్రిక ప్రధాన సంపాదకులు మాట్లాడుతూ గురజాడ వారి జయంతులు,వర్ధంతులు జరుపుకోవడమే కాకుండా వారి ఆశయాలను ఆచరణలో పెట్టాలని ఆయన ఉద్బోధించారు. తర్వాత జరిగిన రెండు సమావేశాల్లో ఆచార్య రెడ్డి శ్యామల, డా.కోయికోటేశ్వరరావు,డా.ఎన్.రజని, డా.ఎన్.మృదుల, డా.పి.నీరజ వివిధ అంశాలపై పత్రాలు సమర్పించారు. తొలిరోజు ముగింపు సమావేశానికి ఆచార్య పిల్లలమర్రి రాములు అధ్యక్షత వహించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా హెచ్ సియు ప్రో-వైస్ ఛాన్సలర్ ఆచార్య ఆర్. ఎస్. సర్రాజు మాట్లాడుతూ గురజాడ విశ్వమానవ రావాలి అని అన్నారు. సమాపన ప్రసంగం చేసిన సెంటర్ ఫర్ ఉమెన్ స్టడీస్ అధ్యక్షులు ఆచార్య కె.సునీతారాణి మాట్లాడుతూ ప్రజల భాషల్లో విద్యాబోధన ఉండడం వల్ల అనేకప్రయోజనాలు ఉన్నాయని చెప్పారన్నారు. ఆంగ్లంలోని షేక్స్పియర్, జార్జి బెర్నార్డ్ షాహెన్రీ క్రిష్టన్ లాంటి వారి ప్రభావం కనిపిస్తుందన్నారు.సమాజంలోని రుగ్మతలను విశిష్ట అతిథిగా ఆచార్య అయినవోలు ఉషాదేవి పాల్గొన్నారు.ఈ సదస్సులో ఆచార్య ఎం.గోనానాయక్, ఆచార్య పమ్మి పవన్ కుమార్, ఆచార్య డి.విజయలక్ష్మి, డా.భూక్యతిరుపతి, డా.బాణాల భుజంగరెడ్డి, డా.డి.విజయకుమారి, డా.శంకర్ అనంత, డా.సంగీతరావు, డా.రాగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ వకుళాభరణంకు మహాత్మా జ్యోతిభాపూలే విశిష్ఠ పురస్కార జ్ఞాపికను అందజేసిన "తానా"



**శుభ తెలంగాణ :**తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావుకు ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) (తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా -%టాచీటా%) జ్యోతిభాపూలే విశిష్ఠ పురస్కారం, జ్ఞాపికను అందచేసింది. సామాజిక సేవా రంగంలో విశిష్ఠ సేవలు అందిస్తున్న వారికి ఈ పురస్కారం ఇవ్వాలని "తానా" నిర్ణయించి, తొలి అవార్డును డాఎఎ వకుళాభరణంకు ప్రకటించిన సంగతి తెలిసిందే.
(ఈ యేడాది జూలై 7,8,9 తేదీలలో) అమెరికా లోని ఫిలడెల్ఫియాలో జరిగిన 23వ తానా మహాసభలలో డాక్టర్ వకుళాభరణం విశిష్ఠ అతిథిగా పాల్గొన్నారు. కాగా, సాంకేతిక కారణాలతో అప్పుడు పురస్కారం, జ్ఞాపికను అందజేయలేకపోయారు. ఈ నేపథ్యంలో (అప్పటి) తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు సూచనలతో ఈ విశిష్ఠ పురస్కార జ్ఞాపికను తానా ప్రతినిధిగా, ప్రపంచ తెలుగు సాహిత్య వేదిక అధ్యక్షులు డా. ప్రసాద్ తోటకూర గురువారం నాడు నగరంలో డా. వకుళాభరణం కు అందజేశారు. ఈ భేటీ, జ్ఞాపిక ప్రధానం ఖైరతాబాద్ లోని రాష్ట్ర బీసీ కమిషన్ కార్యాలయంలోని ఛైర్మన్ డాఎఎ వకుళాభరణం ఛా%శీ%బర్స్ లో జరిగింది.
ఈ సందర్భంగా డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ... వకుళాభరణం లాంటి గొప్ప సామాజికవేత్తకు ఈ పురస్కార జ్ఞాపికను మాతృ దేశానికి వచ్చి తన చేతుల మీదుగా అందచేయడం సంతోషంగా ఉందన్నారు. తానా మహా సభలలో బహుజన వర్గాల ప్రతినిధిగా కృష్ణ మోహన్ ప్రసంగం అక్కడి ప్రజలను విశేషంగా ఆకర్షించిదని తెలిపారు. ఆయన లోని సామాజిక స్ఫూర్తి, అంకిత భావం, మూడున్నర దశాబ్దాలుగా ప్రధానంగా బీసీ వర్గాల నిమిత్తం చేస్తున్న కృషి అభినందనీయయమైనదన్నారు.
డా. వకుళాభరణం మాట్లాడుతూ... సామాజిక వేత్తలకు "తానా" తొలి సారిగా ప్రకటించిన పూలే పురస్కారంను తనకు ఇవ్వడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. ఈ గుర్తింపు తనలో మరింత బాధ్యతను పెంచిందన్నారు. పురస్కార జ్ఞాపికను స్వయంగా అందచేయడానికి డా. ప్రసాద్ తోటకూరను తానా ఇక్కడికి (హైదరాబాద్) పంపించి అందచేయడం చాలా గొప్ప అనుభూతిని ఇస్తుందన్నారు.
డాక్టర్ ప్రసాద్ తోటకూర అధ్యక్షులు, ప్రపంచ తెలుగు సాహిత్య వేదిక పూర్వ అధ్యక్షులు %--% తానా
మొబైల్ నె%శీ.o1 (817) 300 - 4747

# ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ ల పైన వస్తున్న వదంతులు నమ్మకండి



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** తోరూర్ పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాలో డబ్బులు తీసుకుని లర్నింగ్ లైసెన్స్ ఇస్తున్నట్టుగా జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు ఎవరు నమ్మవద్దు అని మంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గారు మంచి ఉద్దేశంతో నిరుపేద యువతి యువకులు అందరికీ పూర్తి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ ను ట్రస్టు ద్వారా అందరికీ అందించాలని ఈ మంచి కార్యక్రమాన్ని చేపట్టారు అని,కావాలని పనికట్టుకొని కొందరు దుర్మార్గులు తప్పుడు ప్రచారాలు చేసి ఈ కార్యక్రమాన్ని తప్పుదోవ పట్టే విధంగా చేస్తున్నారని పాలకుర్తి నియోజకవర్గ ఉచిత డ్రైవింగ్ లైసెన్సు ల ఇన్చార్జ్ కడుదూరి రత్నాకర్ రెడ్డి గారు అన్నారు .ప్రజలు ఎవరు ఈ తప్పుడు వదంతులు నమ్మవద్దని అలా ఎవరైనా ప్రచారం చేసేవాళ్లు మీకు తారసపడితే మా నెంబర్స్ కి కాల్ చేసి వారి వివరాలు చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో తోరూర్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు యర్రం రాజు, విశ్వకాంత్,అనపర్తి రాజు, బొమ్మర వినోదు తదితరులు ఉన్నారుసంప్రదించవలసిన నెంబర్లుబీ కడుదూరి రత్నాకర్ రెడ్డి 9000111076.యర్రంరాజు 8978511384 %ూ.

# మహెూన్నతుడు కొండా లక్ష్మణ్ బాపూజీ



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**మహెూన్నతుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీని ప్రతీ ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని మార్కండేయ చేనేత యువజన సంఘం అధ్యక్షుడు చిలుకమారి భాస్కర్ అన్నారు. మార్కండేయ చేనేత యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలోని ఎల్ వై ఆర్ రోడ్డులో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.
కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.
అనంతరం అల్పాహార వితరణ కార్యక్రమం చేపట్టారు.
ఈ సందర్భంగా చిలుకమారి భాస్కర్ మాట్లాడుతూ....
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జీవితాంతం అవిశ్రాంత పోరాటం సాగించిన కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజాస్వామ్యవాదిగా, ఉద్యమకారుడిగా, పీడిత ప్రజల పక్షపాతిగా, నిబద్ధత కలిగిన రాజకీయ నాయకుడిగా కొండా లక్ష్మణ్ బాపూజీ భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలుస్తారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొంటూనే చాకలి ఐలమ్మతో సహా పలువురు ఉద్యమకారులకు న్యాయవాదిగా సేవలందించారని తెలిపారు. అణగారిన వర్గాల హక్కుల సాధనకు, సహకార రంగాల పటిష్టతకు ఆయన చేసిన కృషిని అందరూ స్మరించుకోవాలన్నారు. తొలిదశ తెలంగాణ ఉద్యమం కోసం మంత్రి పదవికి రాజీనామా చేసి ఈ ప్రాంత గౌరవాన్ని నిలబెట్టిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి, వర్ధంతులను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని తెలిపారు.
రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టి గౌరవించుకోవడంతోపాటు చేనేత రంగంలో ప్రతిభావంతులైన కళాకారులకు ఆయన పేరిట రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు.
మహాత్మా గాంధీ స్ఫూర్తితో దేశ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని అదే విలువలను జీవితాంతం పాటించారన్నారు.
ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు కందగట్ల సోమశేఖర్, కూరపాటి జగన్, వనం మోహన్,ప్రధాన కార్యదర్శి పారుపల్లి శ్రావణ్, కోశాధికారి ఆడెపు స్వామి, ప్రతినిధులు చిన్న సంతోష్, రాపోలు ప్రవీణ్, కోట సతీష్, మార్గం హరిప్రసాద్, సంజీవ, పూర్ణ చందర్, ఎనగందుల ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందించిన ఏ జే ఆర్ ఫౌండేషన్



**వలిగొండ శుభ తెలంగాణ :**వలిగొండ మండలం లోని రెడ్ల రేపాక గ్రామానికి చెందిన బంధారపు రాములమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. పేదరికంతో బాధపడుతున్న వారి కుటుంబాన్ని చూసి చలించిపోయిన ఏ జె ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుమారుడు బందారపు స్వామికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ జే ఆర్ టీం సభ్యులు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను సాధిస్తాం

**శుభ తెలంగాణ :**తోరూర్ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ఉన్న స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు తొర్రూరు మండలం అఖిలభారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అఖిలభారత పద్మశాలి సంఘం మహబూబాద్ జిల్లా కన్వీనర్ వన్నాల సాగర్ ప్రధాన కార్యదర్శి అంకం సురేష్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు భారత కాంగ్రెస్ పార్టీ నాయకుడు తెలంగాణ మొదటి తరం ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 11 వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు వంగ అమరేందర్ గారి ఆధ్వర్యంలో వంద మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కొండా లక్ష్మణ్ బాపూజీ పద్మశాలి కులంలో పుట్టడం ఆ కులానికి వన్నె తెచ్చే విధంగా ఆయన దేశంలోని స్వాతంత్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొని భారత జాతీయ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్మించి వివిధ మంత్రి పదవులను ఆయన సమర్థవంతంగా చేపట్టి పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా అందరి చేత బాపూజీ అని పిలిపించుకునే అంత స్థాయికి ఎదిగిన మహానుభావుడు కొండా లక్ష్మణ్ బాపూజీ ఆయన యొక్క ఆశయాలను ఈ తరం యువత ముందుకు తీసుకుపోవాలని అన్నారు అంతే కాకుండా తెలంగాణ మొదటి తరం ఉద్యమకారుడుగా అనేక పోరాటాలు ఉద్యమాలు చేసి యువతను మేలుకొలిపాడు తెలంగాణ రాష్ట్రం కోసం ఆయన తన మంత్రి పదవిని కాళీ గోటుతో సమానమని రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమాన్ని నడిపించారు కొండా లక్ష్మణ్ బాపూజీ మూడు తరాల ఉద్యమ నాయకుడిగా పోరాటం చేశాడు అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు సమయంలో జలదృశ్యంలోని తన ఇంటిని పార్టీ ఆఫీసుగా చేపట్టి కార్యక్రమాలు నిర్వహించారు అన్నారు ఈ రాష్ట్రంలో పద్మశాలి కులం వారికి రాజకీయ రంగాలలో వెనుకబడి ఉన్నారు కాబట్టి వారికి ఎమ్మెల్యేలు ఎంపీల సీట్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి చందా రాజు ఉపాధ్యక్షులు బుధవారం చంద్రమౌళి పెండెం ప్రేమ్ కుమార్ మార్గం ఉపేందర్ కొండల ఉప్పల నారాయణ ఉపేందర్ జగిచర్ల శీను చిలక మారి శివరాం కొండ బత్తుల శ్రీనివాస్ చింతకింది మధుకర్ గుండా ప్రభాకర్ గోనె ప్రవీణ్ గుండా శ్రీనివాస్ బాసాని శ్రీనివాస్ కొండబత్తుల వీరయ్య తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీలు వెంటనే సమ్మె విరమించాలి.

- మహిళా,శిశు సంక్షేమ శాఖకు చెడ్డ పేరు తీసుకురావద్దు
- సమాజంలో గర్భిణీలు, బాలింతలు,చిన్నారులు ఎక్కువమంది బలహీన వర్గాల వారే వారిని ఇబ్బందులకు గురి చేయెద్దు.
- అంగన్వాడీల, ఆయాల సేవలను గుర్తించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ.
- దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అంగన్వాడీలకు తెలంగాణ రాష్ట్రంలో పెద్దపీట.
- వాస్తవాలను గ్రహించి వెంటనే విధులకు హాజరు కావాలి.
- అంగన్వాడీలకు న్యాయం చేసింది, చేయబోయేది కేసీఆర్ ప్రభుత్వం మాత్రమే.
- కొందరు ఉద్దేపూర్వకంగా రాజకీయ లబ్ధి కోసమే అంగన్వాడీలను తప్పుదారి పట్టిస్తున్నారు.
- అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల వేతనాలను గతంలో ఎన్నడూ లేని విధంగా పెంచింది తెలంగాణ సర్కార్
- దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు అండగా నిలిచిందన్న విషయాన్ని మరోసారి గుర్తు చేశారు.
- అంగన్‌వాడీ టీచర్లకు అత్యధిక వేతనాలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. ఏకైక ముఖ్యమంత్రి కేసీఆరే.
- రాష్ట్రంలోని 3,989 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్‌వాడీలుగా మారుస్తూ సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు.
- ఇటీవలే సీఎం కేసీఆర్ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్‌కు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రకటించారు.
- 65 ఏండ్ల వయసు దాటినవారికి సర్వీస్ బెనిఫిట్స్ కింద అంగన్‌వాడీ టీచర్లకు రూ.1 లక్ష, సహాయకులకు రూ.50 వేలు.
- పదవీ విరమణ అనంతరం అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులకు ఆసరా పెన్షన్.
- త్వరలో ఏర్పాటు కానున్న %గా=జ% లో సముచిత లబ్ధి జరుగుతుంది.
- అంగన్వాడి టీచర్లు హెల్పర్లు వెంటనే విధులోకి చేరండి, ఏవైనా సమస్యలు ఉంటే గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారాలు సాధించుకుందాం.
- మంత్రి సత్యవతి రాథోడ్

**శుభ తెలంగాణ :**దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం అంగన్‌వాడీలకు అండగా నిలిచిందని రాష్ట్ర గిరిజన, స్త్రీ %--% శిశు సంక్షేమ శాఖల మంత్రి వర్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ స్పష్టం చేశారు. అంగన్వాడీల సమ్మెపై మంత్రి సత్యవతి రాథోడ్ అధికారులతో చర్చించారు. కొన్ని యూనియన్లు ఉద్దేశపూర్వకంగా ప్రోత్సహించడంతో అంగన్వాడీలు సమ్మె బాట పట్టారని, వాస్తవాలను గ్రహించిన వెంటనే సమ్మె విరమించాలని మంత్రి సత్యవతి రాథోడ్ కోరారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అంగన్వాడీలకు సేవలను గుర్తించి వారికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని అందుకు ఇటీవల విడుదల చేసిన జీవోలే ఉదాహరణలని మంత్రి స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే దేశంలో ఎక్కడ లేని విధంగా అంగన్వాడీలకు అన్ని రకాలుగా ప్రాధాన్యతనిస్తున్న విషయాన్ని మంత్రి మరోసారి గుర్తు చేశారు. అంగన్వాడీల సమ్మెతో సమాజంలో ఎక్కువగా ఉన్న బలహీనవర్గాల వారు తీవ్రంగా నష్టపోతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. గర్భిణీలకు,బాలింతలకు, చిన్నారులకు ఇబ్బందులు కలగకుండా వెంటనే సమ్మె విరమించాలన్నారు. ఏదైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. సమ్మె బాటలో సమస్యలు పరిష్కారం కావని, వినతిపత్రం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి పలు అంగన్వాడీలు ఇప్పటికే పలుమార్లు కృతజ్ఞతలు తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారు దేశంలో ఏ రాష్ట్రం చేయని సాహసోపేత నిర్ణయాలు తీసుకొని అంగన్వాడీలకు అండగా నిలిచారని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.
అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల వేతనాలను గతంలో ఎన్నడూ లేని విధంగా పెంచింది తెలంగాణ సర్కార్ అన్నారు. గత పాలకుల హయాంలో వేతనాలు పెంచాలని ఆందోళన చేస్తే నిర్దాక్షిణ్యంగా అణిచివేశారు.
సీఎం కేసీఆర్ మూడు పర్యాయాలు వేతనాలను పెంచారని, ప్రస్తుతం మెయిన్ అంగన్‌వాడీ టీచర్లకు నెలకు రూ.13,650, మినీ అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు రూ.7,600 వరకు రాష్ట్ర సర్కార్ వేతనాలను పెంచిందని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో కనీసం అంగన్వాడీల ను ప్రభుత్వాలు పట్టించుకోలేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం అంగన్వాడీ టీచర్లకు 11,500, కర్ణాటకలో 9500, కేరళలో 6500, మధ్యప్రదేశ్ లో 11500, మహారాష్ట్రలో 6500, గుజరాత్ లో 7800, రాజస్థాన్ 6230, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాల్లో 8250 మాత్రమే ఇస్తున్న విషయాన్ని గమనించాలన్నారు.
అంగన్వాడీ టీచర్లకు ఆయాలకు 50 సంవత్సరాలు లోపు వారికి రెండు లక్షల జీవిత బీమా 50 సంవత్సరాలు నుండి 65 సంవత్సరాల వరకు రెండు లక్షల ఎక్స్ గ్రేషియా అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసిందని పేర్కొన్నారు. దురదృష్టవశాత్తు మరణిస్తే మట్టి ఖర్చు నిమిత్తం టీచర్లకు 20,000 మరియు ఆయాలకు 10,000 అందిస్తున్నమని తెలియజేసారు.
అంగన్వాడీల పని భారం తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అంతేకాకుండా అంగన్వాడీ కేంద్రాల వద్దకు అన్ని పోషకాహార వస్తువులు సరఫరా చేస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల యొక్క అద్దెను కూడా పెంచడం జరిగిందని గ్రామీణ ప్రాంతాల్లో 1000 నుండి 2000 పెంచామని,పట్టణాల్లో 4,000 నుండి 6 వేలకు, మెట్రోపాలిటన్ సిటీలో 6000 నుండి 8 వేలకు రాష్ట్ర ప్రభుత్వం అద్దెను చెల్లిస్తుంది.
కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అంగన్‌వాడీల వేతనాల్లో కేంద్రం వాటా 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వాల వాటా 10 శాతం ఉండేది. మోదీ సర్కారు ఆ వాటాను 60-40 శాతానికి మార్చింది. అదికూడా సరిగా అమలుచేయటం లేదు. రాష్ట్రంలో పెరిగిన వేతనాల ప్రకారం కేంద్ర వాటా 60 శాతం ఉండాలి. కానీ, అంగన్‌వాడీ టీచర్ల వేతనాల్లో 19 శాతం, సహాయకుల వేతనాల్లో 17 శాతం మాత్రమే కేంద్రం ఇస్తున్నది. మిగతాదంతా రాష్ట్రప్రభుత్వమే భరిస్తున్నదని తెలిపారు.
అంగన్వాడీ టీచర్ల వేతనాల్లో 2014 లో రాష్ట్రం ప్రభుత్వం వాటా 1500 ఉంటే, నేడు 10,950 పెంచిందని, రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులతో పాటు 30శాతం %గా=జ% కూడా వర్తింపజేస్తుందని తెలిపారు. అదేవిధంగా అంగన్వాడీల గౌరవ వేతనాలు ప్రతినెల 14 తారీకు వారి ఖాతాలో జమ చేస్తున్నామని అన్నారు. ఉద్యోగం విరమణ వయస్సు 65 సంవత్సరాలు చేస్తూ అంగన్వాడీ టీచర్స్ కు లక్ష రూపాయలు, మరియు ఆ ఆయాలకు 50 వేలు మంజూరు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు.
రాష్ట్రంలోని 3989 మినీ అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్వాడీ కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 56 కోట్ల ఖర్చును భరిస్తుంది.
అంగన్‌వాడీలను వర్కర్లు అనకుండా టీచర్లుగా మార్చి, తెలంగాణ రాష్ట్రం మహిళల సాధికారత, సమగ్రసేవల, రక్షణ, పోషణ, ఆరోగ్యం కోసం దేశంలోనే అత్యుత్తమంగా పనిచేస్తున్న వ్యవస్థను మరింత బలోపేతం చేయటంలో అంగన్‌వాడీ సిబ్బంది కృషిని సీఎం కేసీఆర్ గుర్తించి పెద్దపీట వేశారని మంత్రి స్పష్టం చేశారు.
ఇలా అంగన్వాడీ టీచర్లకు, హెల్పర్లకు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా తగిన గుర్తింపు ఇవ్వలేదని, తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మాత్రమే అంగన్వాడీల సేవలు గుర్తించి మూడుసార్లు వేతనాలు పెంచిన విషయాన్ని మరోసారి మంత్రి గుర్తు చేశారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని, వెంటనే సమ్మె విరమించి విధులకు హాజరుకావాలని అంగన్వాడి సిబ్బందికి మంత్రి పిలుపునిచ్చారు.



# పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి.

తెలంగాణ మాదిగ జర్నలిస్ట్స్ ఫోరం వ్యవస్థాపక,రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ.




**శుభ తెలంగాణ :** ప్రస్తుత ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించి చట్టబద్ధత కల్పించాలని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్స్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద టిఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. గత 29 ఏళ్లుగా జరుగుతున్న వర్గీకరణ పోరాటాన్ని మోడీ గుర్తించాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ జరిగితే మాదిగ, ఉప కులాల కు జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు అందుతాయని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచార సభల్లో ఎస్సీ వర్గీకరణ చేపడతామని ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చాక మొహం చాటేస్తున్నాయని మండిపడ్డారు. గత ఎన్నికల సందర్భంగా నరేంద్ర మోడీ 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తానని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదని విమర్శించారు. ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని దీనికిగాను అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీక్షకు మద్దతు తెలిపిన వారిలో తెలంగాణ మాదిగ జర్నలిస్ట్స్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి సుక్క అశోక్ మాదిగ, రాష్ట్ర కోశాధికారి మాంకాల శ్రీనివాస్ మాదిగ, రాష్ట్ర నాయకులు మచ్చ రమేష్ మాదిగ, వేర్పుల మహేష్ మాదిగ, మిర్యాల బాలకృష్ణ మాదిగ,వేర్పుల మహేందర్ మాదిగ,ముతేష్ మాదిగ,సారయ్య మాదిగ తదితరులు ఉన్నారు.

# చెరువులో చేప పిల్లల విడుదల



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమం జోరుగా సాగుతోంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి మత్స్య పారిశ్రామిక శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం చేప పిల్లలను ఉచితంగా అందజేస్తోంది.గురువారం యాచారం మండలంలోని మేడిపల్లి చెరువులో పిఏసిఎస్సి డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్ గంగపుత్రులతో చేప పిల్లలను. చెరువు లో వదిలారు.మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ఈ ఏడాది విజయవంతంగా పూర్తికావడంతో చెరువులు మత్స్యకళను సంతరించుకొన్నాయి.
ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ ప్రధాన కార్యదర్శి కానమోని గణేష్, కనమోని సత్యనారాయణ ,పలమోని నాగరాజ్, జిలమోని బుగ్గయ్య ,పలమొని జంగయ్య ,జక్కత లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## శేరిలింగంపల్లి వాసులకు ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలి- బండి రమేష్



**శుభ తెలంగాణ :** వినాయక చవితి పండుగ పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ పరిధిలోని అజయ్ నగర్, ప్రేమ్ నగర్, సిద్దిక్ నగర్, ఏర్పాటు చేసిన గణనాధుని విగ్రహాలను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు ఆయనకు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.గణనాధుని దర్శించుకున్న అనంతరం శ్రీ బండి రమేష్ మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగా ఈ ఏడాది కూడా వినాయక చవితి పండుగ పెద్ద ఎత్తున జరుపుకోవడం సంతోషకరమని, శేరిలింగంపల్లి వాసులు అందరకీ కూడా ఆవిఘ్నేశ్వరుడి ఆశీస్సులు అందచేయాలని,వారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ కూడా సుఖ సంతోషాలతో గడపాలి కోరుకుంటూ అందరకీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమములో తెప్ప బాలరాజు ముదిరాజ్, కాకర్ల అరుణ, అంజద్ అమ్ము దిలీప్ రాకేష్ లడ్డు రాహుల్, సునీల్ స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చారు.

# అబ్దుల్లాపూర్మెట్ మండలంలో డబల్ బెడ్రూంల ప్రారంభోత్సవం..

- మంత్రులు మమ్మద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, మహేందర్ రెడ్డి..
- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి...

**అబ్దుల్లాపూర్మెట్, శుభ తెలంగాణ :** తెలంగాణ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు 2,300 డబల్ బెడ్ రూమ్ నిర్మించి గురువారం సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగిందన్నారు. అబ్దుల్లాపూర్మెట్ మండలం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ హత్తిగూడలో 432 డబల్ బెడ్ రూమ్ లను, తట్టిఅన్నారం లో 1,268 డబల్ బెడ్ రూములను, కుత్బుల్లాపూర్ గ్రామ అనుబంధ గ్రామం తిమ్మాయిగూడ లో 600 డబల్ బెడ్రములు %ఢ% సర్టిఫికేట్ల పంపిణీ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా మంత్రులు పట్నం మహేందర్ రెడ్డి, మహమ్మద్ అలీ, మేయర్ గద్వాల విజయలక్ష్మి, రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కింది ఫ్లోర్ పై ఫ్లోర్ అనే భేదప్రాయం లేకుండా అందరూ కలిసిమెలిసి జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుర్ర రేఖా మహేందర్ గౌడ్, జడ్పిటిసి బింగి దేవదాసు గౌడ్, వైస్ ఎంపీపీ కొలను శ్రీధర్ రెడ్డి, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ చెవుల స్వప్న చిరంజీవి, వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ సర్పంచ్ ముద్దం వీరస్వామి యాదవ్, కుత్బుల్లాపూర్ ఎంపిటిసి భీమగౌని భాస్కర్ గౌడ్, ఉప సర్పంచ్ దేవుని మంగ ఆంజనేయులు యాదవ్, అబ్దుల్లాపూర్మెట్ మండలం బీఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి ముద్దం వెంకటేశ్ యాదవ్, వార్డు సభ్యులు ఆవుల బాబు యాదవ్, కొత్తకంటి సంపూర్ణ శ్రీను, కావలి నిఖిల్, మేకల హారిక కొండల్ యాదవ్, జెనిగె పెంటేష్ యాదవ్, మేకల రాములు యాదవ్, తొంట బాబు, మైసగోని లావణ్య, మైసగోని సంపత్ కుమార్ గౌడ్, మాదుగుల రవీందర్ గౌడ్, సందీప్ ప్రవీణ్ గౌడ్, తొంట స్వామి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా కేంద్రంలో నుతంగా నిర్మించిన మెడికల్ కాలేజీకి కొండ లక్ష్మణ్ బాపూజీ అని పేరు పెట్టాలి

- తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన మహనీయుడు..బాపూజీ
- క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న బాపూజీ
- 1952 ఆసిఫాబాద్ నియోజవర్గం తొలి శాసనసభ్యుడు
- 1969 తొలి దశ పోరాటంలో కీలక పాత్ర పోషించి మంత్రి పదవికి రాజీనామా చేసిన మహనీయుడు
- కొండ లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన జిల్లా పద్మశాలి సంఘం నాయకులు



**శుభ తెలంగాణ :**కొమరం భీమ్ జిల్లా// జిల్లా కేంద్రంలోని గుండి రోడ్లో గల పద్మశాలి సంఘ%శీ% భవనంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతి సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల. ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఆప్కో చైర్మన్ గడ్డం జగన్నాథం పాల్గొని పద్మశాలి కార్యవర్గ సభ్యులతో కలిసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర మరువలేనిది. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. 1952లో ఆసిఫాబాద్ నియోజవర్గం తొలి శాసనసభ్యులు, 1969 తొలి దశ పోరాటంలో కీలకపాత్ర పోషించి, మంత్రి పదవిని కూడా వదులుకున్న మహనీయుడు. మూడు దశల ఉద్యమాలకు ఊపిరి పోసిన బాపూజీ. స్వాతంత్ర పోరాటం, నిజం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ కోసం ఇలా మూడు దశల ఉద్యమాలలో ప్రముఖ పాత్ర పోషించి దేశ సేవకు అంకితమైన పద్మశాలి ముద్దుబిడ్డ కొండ లక్ష్మణ్ బాపూజీ గారి ఆశయాలను సాధించుటలో మనం భాగస్వాములు కావాలని, ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిర్మించిన మెడికల్ కాలేజీకి కొండ లక్ష్మణ్ బాపూజీ గారి పేరు పెట్టాలని, గుండి చౌరస్తాలో కొండ లక్ష్మణ్ బాపూజీ గారి నిలువెత్తు కాంస్య విగ్రహం పెట్టాలని తగు ప్రపోజల్స్ అధికారులకు ఇవ్వాలని ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అధ్యక్షులు సమక్షంలో చర్చించి ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో కోమటిపల్లి లింగయ్య, భవన ఋషి, వనమల ధర్మయ్య, తెలివార్ మోహన్, హనుమండ్ల శ్రీకాంత్, జంజీరాల సంజీవ్, హనుమండ్ల ప్రవీణ్, వనం మధుకర్, గాజర్ల శైలేందర్, జంజీరాల శ్రీనివాస్, రాంపల్లి సత్యనారాయణ, ఆవిడపు ప్రణయ్, రుద్ర వేణుగోపాల్, ఇరుకుల్ల మంగ, ఇరుకుల్ల పుష్పలత, చెన్నూరి సునీత, రాంపల్లి విజయ, మండల,పట్టణ,యూత్, మహిళా సంఘాలు పాల్గొని నివాళు లర్పించారు.

# డోర్నకల్ కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడిగా భూక్యా కాశీరాం నాయక్ ఎన్నిక

**శుభ తెలంగాణ :**కాంగ్రెస్ పార్టీ ఎస్టి సేల్ డోర్నకల్ మండల అధ్యక్షుడిగా హున్యతండా గ్రామానికి చెందిన భూక్యా కాశిరాం నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
మహబూబాబాద్ జిల్లా కురవి మండలం టీపీసీసీ ఆదివాసి గిరిజన వైస్ చైర్మన్, ముఖ్య నేత మాలోత్ నెహ్రు నాయక్ నివాసంలో ఇటీవల జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా ఆయన చేతుల మీదగా నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భూక్యా కాశీరం నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్, టీపీసీసీ ఆదివాసి గిరిజన వైస్ చైర్మన్ మాలోత్ నెహ్రూ నాయక్, జిల్లా అధ్యక్షుడు భరత్ చంద్ర రెడ్డి, డోర్నకల్ మండల అధ్యక్షుడు డిఎస్ జగదీష్, ముఖ్య నాయకులు బానోత్ దేవ్సింగ్ నాయక్, బానోత్ శంకర్ నాయక్, గూగులోత్ లాలునాయక్, బానోత్ శ్రీను నాయక్,బానోత్ కోబల్ నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికలలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, డోర్నకల్ గడ్డమీద మాలోత్ నెహ్రూ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని ఆయన అన్నారు. డోర్నకల్ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి,పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని డోర్నకల్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్యా కాశీరాం నాయక్ అన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**వలిగొండ శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో ఊట్కూరి రామ నరసయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో వారి యొక్క కుటుంబాన్ని సిపిఎం మండల శాఖ నాయకులు కళ్లెం సుదర్శన్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ నాయకులు బుగ్గ చంద్రమౌళి, దొడ్డి బిక్షపతి, వడ్డేమాన్ మధు, మారబోయిన ముత్యాలు, వేముల బిక్షపతి, వనం యాదయ్య వడ్లకొండ శంకరయ్య, వడ్డేమాన్ యాదయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# మాజీ సీఎం చంద్రబాబును వెంటనే విడుదల చేయాలి.

- పోస్ట్ కార్డు ద్వారా మద్దతు తెలిపిన టిడిపి శ్రేణులు




**ఇబ్రహింపట్నం, శుభ తెలంగాణ :**అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని తుర్కయంజాల్ మున్సిపాలిటీలో గత 10రోజుల క్రింద చంద్రబాబు నాయుడు ను స్కిల్ డెవలప్మెంట్ క్రింద అక్రమంగా అరెస్టు కు నిరసనగా తుర్క యంజాల్ తెలుగుదేశంఅధ్యక్షులు రావుల వీరేశం అద్యాక్షతన నిరసన తెలుపుతూ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జలమోని రవీందర్, అబ్దుల్లాపూర్ మండల అధ్యక్షులు బాల బ్రహ్మ చారి పాల్గొని అక్రమంగా అరెస్టు చేసిన చంద్రబాబును బేషరతగా విడుదల చేయాలని, లేనిపక్షంలో తెలంగాణ త్నెగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తో ధర్నాలు, దీక్షలు రాస్తా రోకోలు చేసి రెండు రాష్ట్రాల ప్రభుత్వాలను స్తంభింప చేస్తామని హెచ్చరించారు. బాబుకు మద్దతు గా పోస్ట్ కార్డ్ ద్వారా మద్దతు తెలిపారు.టీటీడీపీ పార్టీ లో నూతనంగా పందిరి చక్రధర్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇంద్రాణి జనరల్ సెక్రటరీ మురళి గౌడ్, మండల నాయకులు, గండి చెరువు గ్రామ శాఖ అధ్యక్షులు రంగారెడ్డి, గడ్డం దాసు, వెంకటేష్ గౌడ్ కొంద్రు నర్సింహ తదితరులు పాల్గొన్నారు

# శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వినాయక విగ్రహాలు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన గజ్జల యోగానంద్



**శుభ తెలంగాణ :**తేదీ: 21-09-2023, మియాపూర్, హఫీజ్ పేట్, శేరిలింగంపల్లి
యువత ఐకమత్యంగా కలిసి వినాయకచవితి వేడుకలను జరిపించడం స్ఫూర్తిదాయకంగా ఉంది - గజ్జల యోగానంద్

వినాయక చవితి ఉత్సవ వేడుకలలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మియాపూర్ మరియు హఫీజ్ పేట్ డివిజన్ లలో భక్త సంఘాలు ఆహ్వానం మేరకు పలు వినాయక విగ్రహాలును సందర్శించిన శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎం ఎల్ ఏ గజ్జల యోగానంద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి యోగానంద్ మాట్లాడుతూ యువత ఐకమత్యంగా కలిసి వినాయకచవితి వేడుకలను జరిపించడం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం, ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందని, బాల గంగాధర్ తిలక్ చూపిన దారిలో యువత నడవడం ఎంతో ఆనందంగా ఉందని అయన అన్నారు.

మరాఠా సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ పాలనలో ఈ వేడుకలకు ప్రాముఖ్యతను సంతరించుకుందని, తర్వాత స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో దేశంలో అందరినీ ఒక్కటిగా చేసేటందుకు బాల గంగాధర్ తిలక్ గణపతి ఉత్సవం, శివాజీ ఉత్సవాలను ప్రారంభించారని, భారతీయుల పూజా మందిరాలలో జరిగే గణేష్ పూజలు, సామూహిక పూజలు సామాజికమైన, సార్వజనీకమైన ప్రాధాన్యతను అందించేందుకు తిలక్ చేసిన కృషి అనన్య సామాన్యం అని యోగానంద్ తెలియజేశారు.

గత మూడు సంవత్సరాలుగా 75,000 వేలకు పైగా గణేశుడి విగ్రహాలను ప్రజలకు పంపిణి చేయడం చాలా ఆనందంగా ఉందని యోగానంద్ తెలియజేస్తూ, తలచిన పనుల్లో ఎటువంటి ఆటంకాలు రాకుండా దిగ్విజయంగా పనులు పూర్తి కావాలంటే ఆ గణనాయకుడిని పూజిస్తే చాలు అని యోగానంద్ అన్నారు.

గజ్జల యోగానంద్ కార్యాలయం

# పేదల సొంతింటి కలను సాకారం చేసిన గొప్ప నాయకుడు, మనసున్న మహారాజు ముఖ్యమంత్రి కేసీఆర్

- పేదవారి సొంత ఇంటి కల నెరవేర్చుకునేందుకు అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు
- ఎంతో పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల అర్హుల ఎంపిక
- శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మొదటి విడత డ్రా లో వచ్చిన 500 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పత్రాలు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ గాంధీలి
- అర్హులైన ప్రతి ఒక్కరికి దశల వారిగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు
- అబ్బుర పరిచే ఆత్మగౌరవ సౌధం.. డబుల్ బెడ్రూం ఇండ్ల సముదాయం
- ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ



**శుభ తెలంగాణ :**సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల 500 మంది లబ్ధిదారులకు ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీష్ రావు తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్సీ వి. భూపాల్ రెడ్డి , ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్ రెడ్డి, దానం నాగేందర్, ప్రకాష్ గౌడ్, మాగంటి గోపీనాథ్ , కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి తో కలిసి ఇళ్ల పత్రాలు అందజేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎంతో పారదర్శకంగా ఎంపికైన అర్హులైన 500 మంది లబ్ధిదారులకు ఇండ్ల పత్రాలను అందించడం చాలా సంతోషకరమైన విషయం అని , ఆత్మ గౌరవ ప్రతీక అని , ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ మానస పుత్రిక డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకమని , పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసేందుకు ముఖ్యమంత్రి చేపట్టిన బృహత్తర పథకమే డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకమని తెలిపారు.ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మానస పుత్రిక పథకాలలో ఒకటి అయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం అని అన్నారు. పేదలకు ఉచితంగా ఇండ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో చేపట్టి పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చాలి, ఆత్మగౌరవంతో గొప్పగా జీవించాలనే ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆలోచనల మేరకు దేశంలో ఎక్కడా లేని విధంగా రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ, తాగునీరు వంటి అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించినట్టు తెలియచేసారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు దశల వారిగా అందచేయడం జరుగుతుంది అని ,లాటరీ ద్వారా అర్హులైన లబ్ధిదారులకు అందచేయడం జరుగుతుంది అని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేశారు. అర్హులైన నిజమైన లబ్ధిదారుల ఎంపిక నిష్పక్షపాతంగా ,పారదర్శకంగా ఉండేలా చూసి నిజమైన లబ్ధిదారులకు అవకాశం కలిపించి ఇండ్లు కెటయించేలా చేయడం జరిగినది అని, అర్హులైన లబ్ధిదారులకు అందచేస్తామని, ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేశారు. మిగిలిన వారికి విడతల వారిగా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో ఎవరి జోక్యం లేకుండా పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. పేదవారు ఆత్మ గౌరవంతో బ్రతకాలనే ఉద్దేశ్యంతో ఇళ్ళు కట్టించడం జరిగిందని మానవ ప్రయత్నంతో లాటరీ ద్వారా కేటాయింపు చేసే ప్రక్రియ కన్నా ఇది ఎన్నో రేట్లు నాణ్యత, పారదర్శకత, జవాబుదారీతనాన్ని సూచిస్తుందని ఈ ప్రక్రియ ఇండియాలో మొదటి సారిగా ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది అని అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పొందిన లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ గాంధీ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ ఇక్కడ నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో ఆసుపత్రి, పాఠశాల , అంగన్ వాడి , దేవాలయం, చర్చి, మసీదు వంటి ప్రార్థన మందిరాలను నిర్మించాలని , రవాణా సౌకర్యార్థం ఆర్టీసీ బస్ లను ఏర్పాటు చేయాలని ,అన్ని రకాల మౌలిక వసతులు కలిపించి మంచి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపించాలని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని మంత్రి హరీష్ రావు ని కోరడం జరిగినది. దీనికి స్పందించిన మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ఆసుపత్రి, పాఠశాల , అంగన్ వాడి,ప్రార్థన మందిరాలు, ఆర్టీసీ బస్ సౌకర్యం కలిపిస్తామని అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి హరీష్ రావు తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదర్శ్ రెడ్డి, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , ప్రసాద్, %వీణ% ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

వీరన్న కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చిన మంత్రి.



**శుభ తెలంగాణ :**పాలకుర్తి నియోజకవర్గం పెద్దవంగర మండలంలో బుధవారం రోజున అనారోగ్యంతో మృతి చెందిన ధర్మారపు వీరన్న కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పి మీకు మీ కుటుంబానికి పార్టీ మరియు నేను ఎల్లవేళలా అండగా ఉంటానని చెప్పి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షులు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థాన చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, శ్రీరాం సుధీర్, రాంపాక నారాయణ, రాయరపు స్వామి మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# పేద విద్యార్థులకు అండగా బి.ఎన్.రెడ్డి ట్రస్ట్



**ఇబ్రహీంపట్నం శుభ తెలంగాణ :**పేదలకు సేవ చేయడంలో ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందని మరొకసారి పేద విద్యార్థులకు ఉచిత బస్ పాసుల రుసుము చెల్లించి మరొక పారి బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న 200 మంది పేద విధ్యార్థులకు ఉచిత బస్ పాసుల రుసుము ఆర్టీసి అధికారులకు గురువారం తన కార్యాలయంలో ఆర్టీసి అధికారులు అందించారు. ఈ సంవత్సరం మొదటి విడతగా జులై నెలలో 1000 మంది విధ్యార్థులకు బస్ పాసులు అందజేసిన విషయం అందరికి తెలిసిందే ఇంకా 200 మంది విధ్యార్థులు మిగిలిపోయారు అని చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి ఆర్టీసి అధికారులు తీసుకెళ్ళారు. వెంటనే శేఖర్ రెడ్డి స్పందిస్తూ పేద విధ్యార్థుల కోసం వెంటనే వారికి రేపటి నుండే వాళ్ళకు బస్ పాసులు ఇచ్చే కార్యక్రమము మొదలు పెట్టండి అని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమలులో వి హెచ్ పి ఏస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాళ్ళ జంగయ్య,మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొంగళ్ళ జోగిరెడ్డి,ఆర్టీసి అధికారి బాల మల్లేష్ పాల్గొన్నారు.

# వారంటీ అయిపోయిన కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ లేని స్కీమ్లతో ప్రజలను వంచించవద్దు..

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి..



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :**వారంటీ అయిపోయిన కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ లేని స్కీమ్లతో ప్రజలను వంచించి ప్రణాళికలు రచిస్తుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ 30% కమిషన్ తీసుకుంటుందన్న ఆవేదనతో కర్ణాటక ప్రజలు బిజెపిని ఓడించి కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టపెట్టారని అన్ని రాష్ట్రాలలో అధికారం కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ అంది వచ్చిన అవకాశంగా 50% కమిషన్ తీసుకుంటుందని మండిపడ్డారు. అవినీతిలో కాంగ్రెస్ బిజెపి ఒకదానిపై ఒకటి పోటీ పడుతున్నాయని ఒక్క బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అభివృద్ధి కోసం ఆరాటపడుతుందన్నారు. ఇంటింటికి కులాయి నీరు, రైతుబంధు, దళిత బంధు వంటి అనేక పథకాలను అమలు చేయడం ద్వారా మూడోసారి అధికారంలోకి రాబోతుందని తెలిపారు. ఎమ్మెల్సీ కలవకుంట్ల కవిత పోరాటంతోనే 33 శాతం మహిళా రిజర్వేషన్లకు అడుగు పడిందని ఈ ఘనత కవిత దేనన్నారు. తెలంగాణ అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ముద్రబోయిన శ్రీనివాసరావు, జిన్నారం విఠల్ రెడ్డి, జిట్టా రాజశేఖర్ రెడ్డి, కొప్పుల విఠల్ రెడ్డి, భవాని ప్రవీణ్ కుమార్, పద్మ శ్రీనివాస్ నాయక్, చెరుకు సంగీత ప్రశాంత్ గౌడ్, సామ తిరుమలరెడ్డి, సాగర్ రెడ్డి, బీచనపల్లి వెంకటేశ్వరరావు, గజ్జల మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుడి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం

- మోదేపెల్లి మహేష్ జ్ఞాపకార్థం
- అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కొండే స్వామి కుటుంబ సభ్యులు.

**వలిగొండ శుభ తెలంగాణ :**వలిగొండ మండల కేంద్రంలోని హనుమాన్ నగర్ లో మెయిన్ రోడ్ లో ప్రతిష్టించిన విఘ్నేశ్వర స్వామి మండపం దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కొండ స్వామి కుటుంబ సభ్యులు వీరు 20 వార్షికోత్సవం సంవత్సరాల నుండి విగ్నేశ్వర స్వామి నవరాత్రి వేడుకలు నిర్వహిస్తూ అన్నదాన కార్యక్రమం చేస్తున్నారు
ఈసారి కీర్తిశేషులు మోదె పెల్లిమహేష్. జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో మొదే పల్లి విజయ్ కుటుంబ సభ్యులు కొండ స్వామి కుటుంబ సభ్యులు విక్రమ్ గొలుసుల కృష్ణ బాబురావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# గృహలక్ష్మీ పథకం ఇళ్ళు లేని నిరుపేదలకు వరం

- తుంగతుర్తి ఎమ్మెల్యే డా. గాదరి కిషోర్ కుమార్

**శుభ తెలంగాణ :** పేదలకు మంచి చేయాలనే ఆలోచన ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక పథకాలు రూపొందించారు తుంగతుర్తి ఎమ్మెల్యే డా. గాదరి కిషోర్ కుమార్.తుంగతుర్తి నియోజకవర్గం నియోజకవర్గం మద్దిరాల మండలం గృహలక్ష్మీ లబ్ధిదారులకు ఉత్తర్వులు పంపిణీ చేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే డా. కిషోర్ కుమార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో ఇళ్ళు లేని ఖాళీ స్థలం ఉన్న అర్హులైన లబ్ధిదారులందరికీ గృహలక్ష్మీ పథకం కింద ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం సహకరిస్తుందని ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందకూడదని ఎమ్మెల్యే కిషోర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజలకు ఎంతో మేలు చేయాలనే ఆలోచనతో అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి వారికి అందచేస్తున్నారని ఈ విషయంలో గత యాభై ఆరు సంవత్సరాలుగా జరగని అభివృద్ధి ప్రస్తుతం సీఎం కేసీఆర్ హయాంలో జరుగుతుందని తెలిపారు. పేద ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన గతంలో పాలించిన వారెవరికీ రాలేదని ఈ విషయంలో అలాంటి మంచి ఆలోచనతో ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణలక్ష్మీ, డబుల్ బెడ్రూమ్లు, గృహలక్ష్మీ వంటి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారని ఎమ్మెల్యే కిషోర్ వివరించారు. గృహలక్ష్మీ పథకం కింద ఖాళీ స్థలం, ప్లాట్ ఉన్న వారికి రూ.3 లక్షల చొప్పున అందచేయడం జరుగుతుందని అన్నారు. గృహలక్ష్మీ పథకం కింద ఉత్తర్వులు రాని వారు ఎలాంటి నిరాశకు గురి కావద్దని ఎవరూ బాధపడరాదని సొంత ప్లాట్, ఖాళీ ప్రదేశం ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ పథకం కింద ఇంటి నిర్మాణానికి రూ.3 లక్షల చొప్పున ఇప్పించే బాధ్యత తనదేనని ఈ సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే కిషోర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి కోఆర్డినేటర్ ఎస్ ఎ రజాక్ మరియు ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర /వెంకన్న, జడ్పీటీసీ కన్నా సూరంభ /వీరన్న, వైస్ ఎంపీపీ శ్రీరాం రెడ్డి, సర్పంచ్ల ఫోరమ్ మండల అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,ఎంపీడీఓ సరోజినీ, ఎమ్మార్వో అమీన్ సింగ్, మండల గ్రంధాలయ చెర్మన్ కోడి శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తీగల వెంకన్న,లింగారెడ్డి, శీరంశెట్టి వెంకన్న మరియు వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు, రైతు బంధు సమితి కోఆర్డినేటర్లు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్



**శుభ తెలంగాణ :**తిరుమలగిరి పట్టణంలోని ఎమ్మెల్యే కిషోర్ నివాసంలో మద్దిరాల మండలం చందుపట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్వాయి ఉప్పలయ్య, కొమ్ము పెద్ద ఎల్లయ్య, పాల్వాయి బిక్షం, మైసయ్య, ఎల్లయ్య, నాగయ్య, శ్రీను, అంజయ్య, రామలింగం, నరేష్, లక్ష్మణ్, దయాకర్, సైదులు, ప్రకాష్, శ్రీకాంత్ వారితో పాటు పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై తుంగతుర్తి శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లోకి చేరడం జరిగింది.నూతనంగా బీఆర్ఎస్ పార్టీలోకి చేరిన వారిని గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ ఎస్ ఎ రజాక్, వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాం రెడ్డి, మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి ,మట్టిపల్లి నాగలింగం, పాల్వాయి కర్ణాకర్,కొమ్ము రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటున్న ఎస్ ఎస్ సి క్లాస్మేట్స్

- 23 సంవత్సరాలు గడిచిన వీడని స్నేహం



**టేకులపల్లి శుభ తెలంగాణ :**స్నేహాన్ని అడ్డుపెట్టుకొని వాడుకొని వదిలేస్తున్న నేటి సమాజంలో టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2000 సంవత్సరంలో చదివిన స్నేహితులు మండల ప్రజల మన్ననాలు పొందుతూ ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. 80 మంది స్నేహితులు వారి కుటుంబంలో ఎటువంటి కార్యక్రమాలు జరిగినా అందరు పాల్గొని ఎవరైనా ఆపదలో ఉన్నారు అని తెలిస్తే స్నేహితులందరూ ముక్కుమూడిగా చుట్టూ వాలిపోయి మేమున్నాము అని అభయ హస్తాన్ని అందిస్తూ ముందుకు సాగిపోతున్నారు. ఈ 80 మంది స్నేహితులు ఒక్కచోట లేకపోయినా ప్రపంచంలో నలుమూలలో ఉన్న ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా కలిసి ఉండడం నిజంగా వారి మనస్తత్వం ఒకరిపై ఒకరికి ఉన్న ప్రేమానురాగం వారి స్థితిగతులను పట్టించుకోకుండా నా మిత్రుడు అనే స్వభావం కలిగి ఉండడం ఎంతో హర్షనియం. గత కొద్ది రోజుల క్రితం రోళ్లపాడు సమీపన రోడ్డు ప్రమాదంలో లచ్చ తండకు చెందిన భూక్య లక్ష్మణ్ మృతి చెందగా గురువారం వారి స్వగ్రామంలో దశ దిశ కార్యక్రమానికి పాల్గొన్న స్నేహితులు ఎంతో విచారాన్ని వ్యక్తం చేశారు. పాఠశాలలో చదివే సమయంలో మంచి గాయకుడని తన మాటలతో అందరిని నవ్విస్తూ ఉండేవాడని ఎప్పుడు చిరునవ్వుతో ఉండేవాడని అందరిలో కలిసిపోయే గుణవంతుడని ఇక మాలో లేడని మిత్రులందరు ఎంతో విచారాన్ని వ్యక్తం చేశారు. మా మిత్రుడి కుటుంబానికి అండగా ఉంటామని మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఇద్దరు కుమార్తెల పేరు మీద లక్ష రూపాయల మ్యూచువల్ ఫండ్ ఎస్బిఐ కాంట్రిబ్యూషన్ లో ఫిక్స్ డిపాజిట్ చేశామని అన్నారు. ఎప్పుడైనా ఆపద వస్తే మేమున్నాము అనే విషయాన్ని మరవ కూడదని కుటుంబాన్ని భరోసానిచ్చారు. గత కొద్ది సంవత్సరాల నుండి స్నేహితుల కుటుంబాలకు సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు సాగిపోతున్న మీ స్నేహానికి ధన్యవాదాలు తెలుపుతున్న నేటి తరం యువకులు మండల ప్రజలు. నేటికీ ఇటువంటి స్నేహితులు ఉన్నారు అంటే ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని రాజకీయ నాయకులు విశ్లేషకులు ఆశ్చర్యాన్ని వ్యక్తపరుస్తూ ఆ స్నేహితులకి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని యువకులకు ఆ స్నేహితులు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆ స్నేహితులకి దేవుడి ఆశీస్సులు ఎప్పటికీ ఉంటాయని మండల ప్రజలు అంటున్నారు.

# యుద్ధప్రాతిపదికన భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్ మరమ్మత్తులను పూర్తి చేయాలి...

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి..



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :**యుద్ధ ప్రాతిపదికన భూగర్భ ట్రంక్ లైన్ పనులు పూర్తి చేయాలని స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. హయత్ నగర్ డివిజన్లోని పాత రోడ్లో భూగర్భ డ్రైనేజ్ ఫ్రంట్ లైన్ ధ్వంసం అవ్వడంతో పైనుంచి వచ్చే మురుగు నీరు మొత్తం డివిజన్లోని కుమ్మరికుంట చెరువు నిండి విపరీతమైన దుర్వాసన, గుర్రపు డెక్కతో విపరీతమైన దోమలతో పరిసర కాలనీ వాసులు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని గురువారం స్థానిక కార్పొరేటర్ కళ్యాణ్ నవజీవన్ రెడ్డి దగ్గరుండి శానిటేషన్ సిబ్బందితో కుమ్మరి కుంట చెరువు పరిసర ప్రాంతాలు శుభ్రం చేయించడం జరిగింది. పాత రోడ్లో జరుగుతున్న భూగర్భ డ్రైనేజ్ డ్రంక్ లైన్ మరమ్మత్తులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు చరవాణి ద్వారా తెలపడం జరిగింది.

# అర్హులైన పేద వారందరికీ దళిత బంధు గృహలక్ష్మి పథకం అమలు చేయాలి: కళ్లెం సుదర్శన్ రెడ్డి

- పేదవారికి ఇచ్చే పథకాలలో రాజకీయ జోక్యం తెగదు
- అవకతవకలు జరిగితే సహించేది లేదు సిపిఎం డిమాండ్



**వలిగొండ శుభ తెలంగాణ :**అర్హులైన వారందరికీ దళిత బంధు అందజేయాలని సిపిఎం సీనియర్ నాయకులు కళ్లెం సుదర్శన్ రెడ్డి అన్నారు
గురువారం పులిగిల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సిపిఎం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సి కార్పోరేషన్ రుణాలు అర్హులందరికీ అందాలంటే కనీసం 1500కోట్ల రూపాయలు కేటాయించాలన్నారు ఇటీవల ఢిల్లీ ప్రభుత్వం 300యూనిట్ల వరకు దళితులకు ఉచిత కరెంట్ ఇస్తుందని మన రాష్ట్రంలో కూడా ఆ మాదిరిగానే ఇచ్చే విధంగా 342 జీవో ను సవరించి300 యూనిట్ల వరకు ఉచితకరెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు కేంద్ర బీజేపీ సర్కార్ పథకం ప్రకారమే దళితుల ఉండబడిన రాజ్యాంగ హక్కులను కాలరాస్తుందన్నారు ప్రభుత్వరంగ సంస్థలను అమ్ముతూ రిజర్వేషన్లకు సమాధి చేస్తుందన్నారు. దళితుల ప్రధాన ఉపాధి వనరుగా ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికిబడ్జెట్ లో నిధులు తగ్గిస్తూ నోటి కాడి బుక్క లాగేస్తుందన్నారు.రాజ్యాంగాన్ని మార్చాలని కేసీఆర్ వి మాటలు అయితే బీజేపీ కి రాజకీయ సైద్ధాంతిక పునాది ఉందన్నారు. బీజేపీ ని నడిపిస్తున్న ఆర్ ఎస్ ఎస్ రాజ్యాంగాన్ని స్వాతంత్ర్య జెండాను ఎప్పుడు గౌరవించలేదన్నారు. వాజ్ పేయ్ ప్రధానిగా ఉన్న కాలంలో రాజ్యాంగాన్ని సమిక్షించడానికి ఒక ప్రత్యేక కమీషన్ వేసిందన్నారు రాజ్యాంగం మా పవిత్ర గ్రంధం కాదు భగవద్గీత మా పవిత్ర గ్రంధమని నాడు కేంద్ర మంత్రి సుష్మా స్వరాజ్ ప్రకటి%శీ%చిందన్నారు.దళితుల కు ఉండబడిన ఎస్సి ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని రద్దు చేసి దళితులకు తీరని ద్రోహం చేసిందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులు మహిళలపై హింస పెరిగిందన్నారుభావోద్వేగాలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకుంటుందన్నారు. లౌకిక శక్తుల ఐక్యత దేశానికి తక్షణ అవసరంగా ఉందన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం దళితకిచ్చిన ఏ ఒక్క వాగ్దానం నెరవేర్చలేదన్నారు. దళితబంధు మంత్రులు ఎమ్మెల్యే ల చేతుల్లో పెట్టి వారి కార్యకర్తలకు ఫలహారంగా పంచుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి, మాజీ ఎంపీటీసీ బుగ్గ ఐలయ్య , 9వ వార్డు సభ్యులు వేముల చంద్రయ్య,మాజీ ఉపసర్పంచ్ కొంతం తిరుమల్ రెడ్డి,సీనియర్ నాయకులు వెంకటయ్య, బిక్షపతి, శాఖ సభ్యులు వడ్లకొండ శంకరయ్య, వనం యాదయ్య, వడ్డేమాను మధు, మారబోయిన ముత్యాలు , ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు వేముల నాగరాజు, వేముల బలరాం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**పర్వతాలు కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్**

**శుభ తెలంగాణ :**పెద్దవంగర మండలం చిట్యాల గ్రామంలో వల్లపు పర్వతాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గం టీపీసీసీ సభ్యురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు చిట్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ పర్వతాలు కుటుంబ సభ్యులను పరామర్శించి వారితో మాట్లాడుతూ పర్వతాలు చనిపోవడం చాలా బాధాకరం అని కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పి మీకు మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండదండలు జాన్సీ రెడ్డి అండదండలు మీపై ఎల్లవేళలా ఉంటాయని అని చెప్పి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రంగు మురళి, బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, కిసాన్ సెల్ అధ్యక్షులు కాలేరు కరుణాకార్, సీనియర్ నాయకులు తోటకూర శ్రీనివాస్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గద్దల స్వామి, పెద్దవంగర మండల్ యూత్ ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్, యూత్ ఉపాధ్యక్షులు పబ్బోతి సంతోష్, టౌన్ అధ్యక్షులు వినోద్ గౌడ్, ఒకటో వార్డు మెంబర్ ఆకుతోట వెంకన్న, రెండవ వార్డ్ మెంబర్ గుంటుక కుమార్, నాలుగో వార్డ్ మెంబర్ వల్లపు కుమార్, ఏడో వార్డు మెంబర్ మందపురి హరీష్, మాజీ 10 వార్డ్ ఈదురు వెంకన్న, మూరగుండ్ల పరశురాములు, ఈదురు వీరయ్య, ఈదురు యాకయ్య కారుపాటి లక్ష్మయ్య, సీనియర్ నాయకులు దాసరి రాములు, గజ్జి వెంకన్న, చిట్యాల గ్రామ ప్రధాన కార్యదర్శి మొగలగాని సొమ్మల్లు, ఆవుల వెంకన్న, కందుల యాకయ్య, బానోత్ రాంసింగ్, మొగలగాని సోమయ్య, యూత్ నాయకులు ఆవుల సతీష్, అనబత్తుల సతీష్, చిట్యాల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నారబోయిన రాంచరణ్ తేజ్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల సామాజిక న్యాయ సంఘం జిల్లా సెక్రటరీగా మండల వాసి నియామకం

**అడ్డగుడూరు మండల శుభ తెలంగాణ :**జాతీయ మానవ హక్కులు మరియు సామాజిక న్యాయ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా సెక్రటరీగా చౌళ్ళారామరం గ్రామానికి చెందిన తోట నవీన్ కుమార్ ని నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు మహాతబ్ రాయ్ ఆదేశాల మేరకు,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు దానియల్, రాష్ట్ర చైర్మన్ సర్వేందర్, రంగారెడ్డి జిల్లా వైస్ చైర్మన్ జక్కిరెడ్డి మాధవ్ ఉత్తర్వులు జరిచేయడం జరిగింది. ఈ పదవిలో సంవత్సరం పాటు కొనసాగుతారని వారు తెలిపారు. అనంతరం సెక్రెటరీగా ఎన్నికైన నవీన్ కుమార్ వారికి ధన్యవాదాలు తెలిపారు.

# పెద్ద అంబర్పేట్ లో అర్థాంతరంగా ఆగిన చాకరివాగు బ్రిడ్జ్ పునఃశంకుస్థాపనా..?

పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి..



**అబ్దుల్లాపూర్మెట్, శుభ తెలంగాణ :** ఎమ్మెల్యే తీరుపై ఆందోళన వ్యక్తం చేసిన పెద్ద అంబర్పేట్ కాంగ్రెస్ నాయకులు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలో చెక్ పోస్ట్ నుండి కోహెడ వెళ్లే మార్గమధ్యంలో చాకరివాగు పై నిర్మిస్తున్న బ్రిడ్జ్ నిర్మాణం అర్థాంతరంగా ఆగిన బ్రిడ్జ్ కి పునఃశంకుస్థాపన చేయడం ఏందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఏదైనా పని మొదలుపెట్టేటప్పుడు శంకుస్థాపన చేస్తారు పని పూర్తయిన తర్వాత ప్రారంభోత్సవం చేస్తారు. కానీ అవేం పట్టకుండా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పునఃశంకుస్థాపన చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. వెజ్ నిర్మాణానికి కేటాయించిన నిధులు మొత్తం మంజూరైన కానీ బ్రిడ్జి మాత్రం అర్ధాంతరంగా ఆగిపోవడం ఏమిటని ప్రశ్నించారు. వర్షాలు వచ్చినప్పుడు బ్రిడ్జి పూర్తికాక వేరే దారి లేక చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అదేవిధంగా పనులు నిర్లక్ష్యంగా కొనసాగితే కాంగ్రెస్ నాయకులందరం చుట్టుపక్కల గ్రామ ప్రజలతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమనికి వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ పసుల రాజేందర్ ముదిరాజ్, కౌన్సిలర్లు బోర్ర అనురాధ సురేష్, పండుగుల జయశ్రీ రాజు, జోర్క గీత శ్రీరాములు, పెద్ద అంబర్పేట్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పంది పెంటయ్య, మహిళా అధ్యక్షురాలు ఎంజాల పరమేశ్వరి, సంజీవ, భాస్కర్ గౌడ్, పెద్ద అంబర్పేట్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ ఎంజాల గిరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ ఎస్ లో చేరిన ఎన్ ఆర్ ఐ.

- ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి



**శుభ తెలంగాణ :**పాలకుర్తి నియోజకవర్గం పెద్ద వంగర మండలం చిన్న వంగర గ్రామానికి చెందిన ఎన్ ఆర్ ఐ పాకనాటి సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బిఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై బిఆర్ ఎస్ లో చేరుతున్నామని, వచ్చే ఎన్నికల్లో ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం పని చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఈదురు ఐలయ్య, శ్రీరాం సుధీర్, కేతిరెడ్డి సోమనర్సింహా రెడ్డి, ముత్తినేని శ్రీను మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com